




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY









సంపుటి 10 | సంచిక 106 | కర్నూలు | శనివారం 10 మే 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# పేదరికం లేని సమాజామే నా లక్ష్యం

**పేదవారు పైకి వ్చేవరకు పోరాడుతా**
**అభివృద్ధి చెందిన వారు పేదలకు సాయపడాలి**
**పేదరికం చదువుకు అడ్డం కారాదన్నదే లక్ష్యం**
**హంద్రీనీవా పనులను పరిశీలించిన చంద్రబాబు**



అనంతపురం,మే9 (శ్రీచక్ర) : పేదవాడు ఆకలితో ఉంటే సమాజానికి మంచిది కాదని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఆర్థిక అసమానతలు తగ్గించడమే తమ ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు. పేదరికం వల్ల ఎవరికీ చదువుకోలేని పరిస్థితి రాకూడదని అన్నారు. అండదండలు లేక ఎంతో మంది యువత కూలీలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లాలో హంద్రీనీవా పనులను పరిశీలించిన సీఎం.. అక్కడ జరుగుతున్న పనుల తీరును గమనించారు. ఈ సందర్భంగా ఏర్పాటు– చేసిన సభలో మాట్లాడుతూ.. సమాజాన్ని ఆసరా చేసుకొని బాగుపడిన వారు ఆలోచించాలి. ఇంకా ఎంతోమంది పేదరికంలో ఉన్నారు. పేదవాళ్లను పైకి తీసుకొచ్చేందుకు తమ పరిధిలో చేయూత ఇవ్వాలి. కింద స్థాయిలో ఉన్న 20శాతం మందికి అండగా నిలుద్దాం. సూచనలు, సలహాలే కాదు.. అవసరమైతే కాస్త డబ్బు ఖర్చు చేద్దాం. ఆర్థిక అసమానతలు తగ్గించడమే మా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. పేదవారి జీవితాల్లో వెలుగులు తెచ్చేవరకు వారితోనే ఉంటానని చంద్రబాబు చెప్పారు. కష్టపడి చదువుకుని పైకి వచ్చినవారు ఎంతో మంది ఉన్నారని, సరైన సమయంలో సరైన గైడెన్స్ ఉంటేనే జీవితంలో పైకి రాగలమని తెలియజేశారు. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా అనేక సేవలు అందుబాటులోకి తెచ్చామని, మనం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. టెక్నాలజీ సరిగా వాడుకుంటే మనం ముందుకెళ్లగలమన్నారు. మన భూముల్లో ఏయే పంటల పండుతాయో తెలుసుకునే టెక్నాలజీ వచ్చిందని, నేరాలు చేసి ఎవరూ తప్పించుకోలేరని, సిసి కెమెరాలు, డ్రోన్లు ఉన్నాయని చంద్రబాబు స్పష్టం చేశారు. పేదవాడు ఆకలితో ఉంటే సమాజానికి మంచిది కాదు. వారి జీవితాల్లో వెలుగులు తెచ్చేవరకు మీతోనే ఉంటా. కష్టపడి చదువుకుని పైకి వచ్చినవారు ఎంతోమంది ఉన్నారు. సరైన సమయంలో సరైన గైడెన్స్ ఉంటేనే జీవితంలో పైకి రాగలం. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా అనేక సేవలు అందుబాటులోకి తెచ్చాం. పనుల కోసం మీరు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. 2029 నాటికి పేదరికం లేని సమాజమే నా లక్ష్యం. ఆర్థిక అసమానతలను తగ్గిస్తాం. టె–క్నాలజీ సరిగా వాడుకుంటేనే మనం ముందుకెళ్లగలమని అన్నారు. శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన జవాన్ మురళీ నాయక్ వీర మరణం పట్ల సీఎం చంద్రబాబు సభలో రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం ప్రకటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మురళీ నాయక్ కుటుంబానికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. దేశాన్ని రక్షించగలిగిన సమర్థత ఉన్న నాయకుడు మోదీ ఒక్కరే. మన దేశం.. ఉగ్రవాదానికి ఎప్పటికీ వ్యతిరేకం. ప్రజాస్వామ్యంలో ఉగ్రవాదానికి స్థానం లేదు. ప్రపంచంలో ఉగ్రవాదానికి చోటులేదని మోదీ ఏనాడో చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులను మట్టు–బెట్టిన ప్రభుత్వం కేంద్రంలో ఉంది. సరిహద్దుల్లో పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. దేశానికి సేవ చేసేందుకు యువత సైన్యంలో చేరుతున్నారు. సైన్యానికి మనమంతా అండగా ఉంటూ.. వారి పోరాటానికి మద్దతు ఇవ్వాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు,పయ్యావుల కేశవ్, స్థానిక ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎంకుగనంగాస్వాగతం పలికారు.

# ప్రధాని మోదీతో త్రివిధ దళాధిపతులు భేటీ



న్యూఢిల్లీ, మే 09(శ్రీచక్ర) : భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిత్త వాతావరణం నెలకొంది. అలాంటి వేళ త్రివిధ దళాల అధిపతలతో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. శుక్రవారం న్యూఢిల్లీలోని ప్రధాని మోదీ నివాసంలో వారంతా భేటీ అయ్యారు. అయితే గత వారం ముగ్గురు త్రివిధ దళాల అధిపతులతో వరుసగా మూడు రోజుల పాటు ప్రధాని మోదీ సమావేశమయ్యారు. కానీ శుక్రవారం మాత్రం వీరంతా కలిసి ప్రధాని మోదీతో సమావేశం కావడం గమనార్హం. ఈ భేటీకి జాతీయ భద్రతా సలహాదారుడు అజిత్ దోవల్ సైతం హాజరయ్యారు.బుధవారం తెల్లవారుజామున పాకిస్థాన్‌తోపాటు పాక్ అక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకొని భారత్ దాడులు నిర్వహించింది. ఈ దాడులకు ఆపరేషన్ సిందూర్ అని ప్రధాని మోదీ పేరు పెట్టారు. ఎదురు దాడికి దిగింది. ఆ క్రమంలో భారత్, పాక్ సరిహద్దుల్లోని పంజాబ్, జమ్మూ కశ్మీర్‌లోని పలు ప్రాంతాలపై డ్రోనులు, క్షిపణులతో దాడికి దిగింది. వీటిని భారత్ తిప్పి కొట్టిన సంగతి తెలిసిందే.

# భారత సైన్యానికి రక్షణగా పవన్ కల్యాణ్ ప్రత్యేక పూజలు



అమరావతి(శ్రీచక్ర) : పాకిస్థాన్ మీద భారత బలగాలు చేస్తున్న ఆపరేషన్ సిందూర్ ధర్మ యుద్ధానికి ప్రతి ఒక్కరి నైతిక మద్దతు అవసరమని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ (ఖజీలిజీని ఐజీశ్రీఎజీని) తెలిపారు. శత్రు మూకలపై పోరాడుతున్న సైన్యానికి, దేశానికి నాయకత్వం వహిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి దైవ బలం, ఆశీస్సులు ఉండేలా భగవంతుడిని ప్రార్థించాలని అన్నారు. శత్రు సేనలను కట్టడి చేసి, దేశాన్ని కాపాడే గొప్ప శక్తిసామర్థ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం మన త్రివిధ దళాలకు మెండుగా ఉన్నాయని చెప్పారు. వారి కోసం దేశవంతా ప్రార్థించే సమయమిదని పవన్ కల్యాణ్ అన్నారు. ఇవాళ(శుక్రవారం) ఈ మేరకు పవన్ కల్యాణ్ ఓ ప్రకటన విడుదల చేశారు.జనసేన పక్షాన మంగళవారం ఉదయం షష్ట షణ్ముఖ క్షేత్రాలైన తిరుత్తణి, తిరుచెందూరు, పళని, తిరుపరంకుండ్రమ్, స్వామిమలై, పలముదిరచోళై క్షేత్రాల్లో ప్రత్యేక పూజలు చేయించాలని నిర్ణయించామని పవన్ కల్యాణ్ అన్నారు. ఇందులో భాగంగా ప్రతి క్షేత్రానికి ఒక శాసన సభ్యుడు, జన సైనికులను పంపించి పూజలు చేయిస్తామని చెప్పారు. కర్ణాటకలోని కుక్కే, ఘాటీ సుబ్రహ్మణ్య క్షేత్రాలు, ఆంధ్రప్రదేశ్‌లోని మోపిదేవి, బిక్కవోలులోని సుబ్రహ్మణ్య ఆలయాలు, ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గా మల్లేశ్వర ఆలయం, పిఠాపురం శ్రీ పురుహూతిక దేవి ఆలయాల్లో పూజలు చేయిస్తున్నట్లు పవన్ కల్యాణ్ తెలిపారు.ఈ ఆదివారం శ్రీకాకుళం జిల్లా అరసవల్లిలోని శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో సైన్యానికి సూర్య శక్తి తోడుండేలా పూజలు చేస్తునట్లు పవన్ కల్యాణ్ వెల్లడించారు. వీటితోపాటు రాష్ట్రంలోని వివిధ క్షేత్రాల్లోనూ సైన్యం కోసం, యుద్ధ ప్రభావం ఉన్న జమ్ము, కశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, హరియాణ రాష్ట్రాల ప్రజల క్షేమాన్ని కోరుతూ పూజలు చేయాలని అన్నారు. క్రైస్తవ ధర్మాన్ని విశ్వసించేవారు చర్చిల్లో, ఇస్లాం ధర్మాన్ని ఆచరించేవారు మసీదుల్లో ప్రార్థనలు చేపడతారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## దేశ రక్షణకు ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళీ నాయక్ కు ఘనంగా నివాళులు అర్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు





కర్నూలు, మే 09 (శ్రీచక్ర): దేశ రక్షణకు ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళీ నాయక్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుఘనంగా నివాళులు అర్పించారు. శుక్రవారం అనంతపురం జిల్లా పర్యటన అనంతరం సాయంత్రం 5.55 గంటలకు కర్నూలు ఎయిర్ పోర్ట్ చేరుకున్న ముఖ్యమంత్రి కర్నూలు ఎయిర్ పోర్ట్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లితాండ పంచాయతీకి చెందిన వీర జవాన్ మురళీ నాయక్ నివాళులు అర్పించే కార్యక్రమంలో పాల్గొన్నారు..వీర మరణం పొందిన మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రార్థిస్తూ, వారి చిత్రపటం ముందు పుష్పగుచ్ఛాన్ని ఉంచి, ఘనంగా నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రి తో పాటు ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, మాజీ రాజ్యసభ సభ్యులు టి.జి.వెంకటేష్, డీఐజీ కోయ ప్రవీణ్, నంద్యాల జిల్లా ఎస్పీ, కర్నూలు జిల్లా ఇంచార్జి ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మంత్రి కేఈ ప్రభాకర్ తదితరులు కూడా వీర సైనికుడు మురళీ నాయక్ కు నివాళులు అర్పించారు. అనంతరం కర్నూలు ఎయిర్ పోర్టు నుండి ముఖ్యమంత్రి బయలుదేరి వెళ్ళారు.

# యుద్ధభూమిలో కన్నుమూసిన తెలుగువీరుడు

**నేలకు ఒరిగిన సత్యసాయి జిల్లాకు చెందిన మురళీ నాయక్**
**తీవ్ర దిగ్భ్రాంతి చెందిన సిఎం, డిప్యూటి సిఎంలు**
**కుటుంబానికి అండగా ఉంటామని ప్రకటన**




న్యూఢిల్లీ/అమరావతి(శ్రీచక్ర) భారత్, పాకిస్తాన్‌ల మధ్య జరుగుతున్న యుద్ధంలో ఓ తెలుగు జవాన్ వీర మరణం పొందాడు. శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం, కల్లితాండ పంచాయతీకి చెందిన మురళీ నాయక్ యుద్ధ భూమిలో కన్నుమూశాడు. మురళీ నాయక్ మరణంతో స్వగ్రామంలో విషాదం నెలకొంది. తల్లిదండ్రులు శ్రీరాం నాయక్, జ్యోతీ బాయిలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఈ వీర జవాన్ ఈ దంపతుల ఏ–కై–క సంతానం కావటం గమనార్హం. వీర జవాన్ మురళీ నాయక్ మరణంపై ఆంధప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. ఈ మేరకు శుక్రవారం తన ట్విటర్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. ' దేశ రక్షణలో శ్రీ సత్యసాయి జిల్లా, పెనుకొండ శాసన సభ నియోజకవర్గం, గోరంట్ల మండలానికి చెందిన మురళీ నాయక్ అనే సైనికుడు ప్రాణాలు కోల్పోవడం విషాదకరం. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళీ నాయక్‌కు నివాళులు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా జమ్మూ కాశ్మీర్ యుద్ధ భూమిలో పోరాడుతూ.. రాష్ట్రానికి చెందిన మురళీ నాయక్ వీరమరణం పొందడం తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. మురళీ నాయక్ చూపిన ధైర్య,సాహసాలు రాష్ట్రానికే గర్వకారణమని పేర్కొన్నారు. మురళీ నాయక్ పార్థివ దేహానికి రాష్ట్ర ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిపిస్తామని తెలిపారు. ఆయన కుటుంబానికి అన్నివిధాలా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. మురళి నాయక్ మృతి చెందడంతో వీర జవానుకు పలువురు నేతలు నివాళులర్పించారు. ఎపి డిప్యూటి సిఎం శుక్రవారం పోస్టు పెడుతూ ...ఆపరేషన్ సిందూర్ లో భాగంగా జమ్మూ కాశ్మీర్ యుద్ధభూమిలో పోరాడుతూ మన రాష్ట్రానికి చెందిన మురళి నాయక్ వీరమరణం పొందడం నన్ను తీవ్ర ఆవేదనకు గురిచేసింది. మురళి నాయక్ చూపిన ధైర్య, సాహసాలు రాష్ట్రానికే గర్వకారణం. మురళీ నాయక్ పార్థివ దేహానికి రాష్టప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిపిస్తాం. ఆయన కుటుంబానికి అన్నివిధాలా అండగా నిలుస్తామని పేర్కొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ లేటెస్ట అప్డేట్స్ ఇచ్చిన భారత ప్రభుత్వం

ఆపరేషన్ సింధూర్ కు సంబంధించి భారత ప్రభుత్వం ఢిల్లీలో అప్డేట్స్ ఇచ్చింది. విదేశాంగ శాఖ నేతృత్వంలో నిర్వహించిన ఈ ప్రెస్ మీట్‌లో ఎయిర్ ఫోర్స్ వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్, ఇండియన్ ఆర్మీకి చెందిన కల్నల్ సోఫియా ఖురేషి, విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రి పాల్గొని వివరాలు వెల్లడించారు. కల్నల్ సోఫియా ఖురేషి అందించిన వివరాల ప్రకారం.." భారత సరిహద్దుల్లో పాక్ ఉల్లంఘనలకు పాల్పడుతోంది. పాక్ దాడులను డ్రోన్లతో తిప్పికొట్టాం. పశ్చిమ సరిహద్దు ప్రాంతంలో పాక్ దాడులకు పాల్పడింది. లేహ్ నుంచి సర్‌క్రీక్ వరకు 36 చోట్ల దాడులు చేసింది. కైనటిక్, నాన్ కైనటిక్ సాధనాలతో భారత్ పాక్ దాడుల్ని తిప్పికొట్టింది. పాక్ డ్రోన్లన్నీ టర్కీకి చెందినవి గుర్తించాం. బఠిండా సైనిక స్థావరంపై దాడికి యత్నించారు. అయితే, పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టాం: అని కల్నల్ సోఫియా ఖురేషి వెల్లడించారు.



# ఢిల్లీ ఎపి భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు




అమరావతి,మే9((శ్రీచక్ర) భారత్, పాకిస్తాన్‌ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రాబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఢిల్లీలోని ఏపీ భవన్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు– చేశారు. పాకిస్తాన్‌తో సరిహద్దు గల రాష్ట్రాలలో ఉన్న లేదా ఆ రాష్ట్రాలకు వెళుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల సౌకర్యార్థం ఈ కంట్రోల్ రూమ్ ఏర్పాటు– చేయడం జరిగిందని సీఎం వెల్లడించారు. జమ్మూ కాశ్మీర్, లడక్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల్లో ఉన్న లేదా రాష్ట్రాలకు వెళుతున్న ఆంధ్రులు సమాచారం, సహాయం కొరకు నిరంతరం పనిచేసే కంట్రోల్ రూమ్‌ను సంప్రదించవచ్చునని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. కంట్రోల్ రూమ్ కాంటాక్ట్ వివరాలు ..011-23387089, 9871999430, 9871999053 అదనపు సమాచారం లేదా సహాయం కొరకు ...ఎం.వి.ఎస్. రామారావు, డిప్యూటీ– కమిషనర్ - 98719 90081, వి. సురేష్ బాబు.. లైజన్ ఆఫీసర్ - 9818395787లను సంప్రదించవచ్చని సూచించారు.

# 340 సి రోడ్డు వెడల్పునకు భూమి యజమానులు సహకరించాలి

## మే 16 లోపల యజమానులు వారి డాక్యుమెంట్లు సమర్పించాలి జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య





కర్నూలు , మే 9 (శ్రీచక్ర): కర్నూలు నగరం గుండా వెళ్లే 2.3 కిలోమీటర్ల పొడవైన నంబర్ 340– సి రోడ్డు వెడల్పు చేయు కార్యక్రమానికి సంబంధించిన భూ యజమానులు మున్సిపల్ కార్పొరేషన్ కు సహకరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. నవ్య కోరారు. శుక్రవారం ఉదయం మున్సిపల్ కౌన్సిల్ హాల్ సమావేశం మందిరంలో కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శ్రీ దామోదరం సంజీవయ్య సర్కిల్ నుండి నందికొట్కూరు రోడ్డు లో శ్రీ సాయి గార్డెన్స్ వరకు రోడ్డు వెడల్పులో ప్రభావితమయ్యే భవన మరియు స్థలము యజమానులతో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... నాలుగు నెలల క్రితం జరిగిన సమావేశం లో మీ అందరి కోరికపై 120 అడుగుల వెడల్పు ఉండాల్సిన రోడ్డును 100 అడుగుల రోడ్డుగా మార్చడానికి ప్రభుత్వాన్ని ఒప్పించడం జరిగిందని, కావున భవన , స్థలం యజమానులు వెంటనే తమకు సంబంధించిన డాక్యుమెంట్లను మున్సిపల్ కార్పొరేషన్ కి అందించి మున్సిపల్ అధికారులకు కు సహకరించాలని కోరారు. ఈ సంవత్సరం ఫిబ్రవరిలో జరిగిన రివైజ్డ్ వాల్యుయేషన్ ( సబ్ రిజిస్టర్ కార్యాలయం వారి వాల్యుయేషన్ ) ప్రకారం ఖాళీ స్థలానికి టిడిఆర్ బాండ్ల రూపంలో మరియు భవనాలకు వాటి ప్లింత్ ఏరియా ను బట్టి ఆర్ అండ్ బి విభాగం వారు చేసే వ్యాల్యుయేషన్ బట్టి నగదు చెల్లించడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ భూ యజమానులకు తెలియజేశారు. మే 16 లోపల యజమానులు వారికి సంబంధించిన డాక్యుమెంట్స్ ని సమర్పించినట్లయితే వాటిని వెంటనే స్క్రూటినీ చేసి అప్రూవల్ చేయడం జరుగుతుందని , తదుపరి సర్వే చేసి రోడ్డును నిర్మించడం కూడా జరుగుతుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. యజమానులు వీలైనంత త్వరగా డాక్యుమెంట్లను మున్సిపల్ కార్పొరేషన్ కు అందజేసి సహకరించవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా కొంతమంది యజమానులు అడిగిన సమస్యలకు జాయింట్ కలెక్టర్ సమాధానమిచ్చారు. కర్నూల్ మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు మాట్లాడుతూ... భూమి యజమానులకు అనుకూలంగా ప్రభుత్వాన్ని 100 అడుగుల వెడల్పు ఉండే విధంగా ఒప్పించడం జరిగిందని కావున వెంటనే సంబంధిత డాక్యుమెంట్లు కార్యాలయానికి ఆలస్యం లేకుండా అప్పగించి సహకరించవలసిందిగా కోరారు. ఇంతవరకు 90 మంది డాక్యుమెంట్లు సమర్పించారని, మిగిలిన వారు వెంటనే సంబంధిత డాక్యుమెంట్లు సమర్పించే చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. భూ యజమానుల అనుమానాలు , సమస్యలను సహృదయంతో పరిష్కరిస్తామని,ఎటువంటి అనుమానాలు లేకుండా డాక్యుమెంట్స్ ని సమర్పించినట్లయితే వేగంగా మిగిలిన పనులు చేస్తామని కమిషనర్ తెలియజేశారు. ఈ సమావేశానికి టౌన్ ప్లానింగ్ అధికారి ప్రదీప్ కుమార్ , భూ యజమానులు పాల్గొన్నారు


## పూడికతీత పనులు పకడ్బందీగా చేపట్టాలి

### నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు




కర్నూలు, మే 9 (శ్రీచక్ర): నగరంలోని 52 వార్డుల్లో చేపట్టిన పూడికతీత పనులను పకడ్బందీగా నిర్వహించాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన పెద్దపడఖాన, దండెగేరి, తదితర ప్రాంతాల్లో పూడికతీత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో మెరుగైన పారిశుద్ధ్యాన్ని అందించేందుకు చర్యలు చేపట్టామని, అందులో భాగంగా రూ.1.06 కోట్లతో పూడికతీత పనులకు శ్రీకారం చుట్టామన్నారు. ప్రతి వార్డులో 15 మందికి పైగా ప్రత్యేక సిబ్బందితో ప్రధాన మురుగు కాలువల్లో వ్యర్థాల తొలగింపు పనులు చురుగ్గా జరుగుతున్నాయని వెల్లడించారు. అలాగే సుద్దవాగులో తొలి దశ పూడికతీత పనులు పూర్తి అయ్యాయని, కెసి కెనాల్‌లో సైతం పూడికతీత పనులకు శ్రీకారం చుట్టామన్నారు. నగర ప్రజలు నగరపాలకకు సహకరించాలని, వ్యర్థాలను మురుగు కాలువల్లో, నదుల్లో వేయొద్దని, వాటిని పారిశుద్ధ్య సిబ్బందికే అప్పగించాలని కమిషనర్ కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కురుబ పరమేష్, డిఈఈ గంగాధర్, ట్రైనీ ఏఈ మహేష్, శానిటేషన్ ఇంస్పెక్టర్ జిలాని, తదితరులు పాల్గొన్నారు.

## గంజహాల్లి బడే సాహెబ్ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే బీవీ,






ఎమ్మిగనూరు,మే,9( శ్రీ చక్ర :- గోనెగండ్ల మండల పరిధిలోని గంజహాల్లి గ్రామంలో కడివెల్ల నబి ఉరుసు విందులో ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం శ్రీశ్రీశ్రీ సద్గురు మహాత్మా బడే సాహెబ్ తాత స్వాముల వారి దర్గాను దర్శించుకుని స్వామివారి ఆశీస్సులను అందుకున్నారు. రాష్ట్రంలోని రైతుల సుఖ సంతోషాలతో, పసిడి పంటలతో ఆనందంగా ఉండాలన్నదే తమ ముఖ్య ఉద్దేశమని స్వామి వారిని దర్శించుకున్నట్టు తెలిపారు. కార్యక్రమాల్లో భాగంగా ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వశక్తి అంతా రామనామంలో ఇమిడి ఉంది

### శ్రీశ్రీశ్రీ రామ్మోహన్ స్వామి

### ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు



కర్నూలు, మే 9 (శ్రీచక్ర): విశ్వశక్తి అంతా రామనామంలో ఇమిడి ఉందని, అటువంటి రామనామంతో సమస్త జీవులు తరిస్తాయని విష్ణుకంటి క్షేత్రం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ రామ్మోహన్ స్వామి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల సందర్భంగా శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ స్వామి భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. మూడు రోజుల పాటు కె.సిద్దారెడ్డి చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి,రాజుకులాయి , రాంప్రసాద్, అర్చకులు ముఖేష్ శాస్త్రి, మనోజ్ కుమార్, కృష్ణ బాబు, రాముడు, నాగేంద్ర, పుల్లప్ప, వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జిల్లాలో స్పెషల్ డ్రైవ్ చేపట్టిన కర్నూలు పోలీసులు

### అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, లాడ్జిల లో ముమ్మర తనిఖీలు





కర్నూలు, మే 9 (శ్రీచక్ర): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపి ఆదేశాలతో కర్నూలు జిల్లా ఇంచార్జ్ ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పర్యవేక్షణలో కర్నూలు జిల్లా వ్యాప్తంగా గురువారం రాత్రి 9 గంటల నుండి 11 గంటల వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. జిల్లాలోని కర్నూలు, ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు సబ్ డివిజన్ లలోని ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధిలలో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు,లాడ్జీలు, బస్టాండ్ లు, రైల్వేస్టేషన్ లు, బార్డర్ చెక్ పోస్టులు అన్ని ముఖ్యమైన ప్రాంతాలలో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. లాడ్జీలకు అనుమానాస్పద వ్యక్తులు గాని , కొత్తగా ఎవరైనా వ్యక్తులు తారసపడితే వెంటనే సంబంధిత పోలీసులకు సమాచారం అందించాలని లాడ్జీ నిర్వహకులకు పోలీసు అధికారులు తెలియజేశారు

## ధర్మబద్ధ మైన యుద్ధం చేయాలి

### ఉగ్రవాదాన్ని ప్రపంచ దేశాలు సమైక్యంగా నిర్మూలనకు పాటుపడాలి శత్రువు చావాలి అమాయక ప్రజలు బ్రతకాలితప్పు చేసిన రావణుడి లాంటి తీవ్రవాదులు చావాలి



కర్నూలు, మే 9(శ్రీచక్ర):భారతదేశ యుద్ధ తంత్రం పాకిస్తాన్ ను పావుగా వాడుకుంటున్న చైనారావణులులాంటి తీవ్రవాదులుభారతదేశ యుద్ధ తంత్రం ధర్మబద్ధంగా ఉండాలిలంక లాంటి పాకిస్తాన్లో రావణుల్లాంటి తీవ్రవాదులను మట్టుబెట్టాలి అని రోజా మహిళ ఐక్య సంఘం అధ్యక్షురాలు మీసాల సుమలత తెలిపారు. పాకిస్తాన్ అమాయక ప్రజలను శిక్షించవద్దు అంటూ జాతీయ జెండాలు పట్టుకొని నినాదం చేశారు. ఈ సందర్భంగా రోజా మహిళ ఐక్య సంఘం అధ్యక్షురాలు మీసాల సుమలత మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని పెంచి పోషించాం అని రక్షణ మంత్రి కావాజ ఆసిఫ్ చెప్పడం బాధాకరం అని 30 ఏళ్లుగా అగ్రదేశాలకు ఉగ్రవాదాన్ని అంటించే ప్రయత్నాలు కొనసాగడం పాకిస్తాన్ మంత్రులు చెప్పడం అంతర్యం ఏమిటని,సింధు జలాలను ఆపేస్తే మీ ఊపిరి ఆపేస్తాంనదుల్లో రక్తం పాడుతుంది మోడీని ఉద్దేశించి వాక్యాన్ని పాకిస్తాన్ వారు ఇచ్చారు అని, చైనా భారత్ ను ఎదుర్కొనలేక పాకిస్తాన్ ను పావుగా వాడుకుంటూ అని అన్నారు. ఉగ్రవాదాన్ని ప్రపంచ దేశాలు సమైక్యంగా నిర్మూలించాలి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పూజారి చంద్రశేఖర్ చంద్రశేఖర్ శర్మ,, లక్ష్మీపతి, మహేష్, నాగప్ప, శేషమ్మ చెట్టమ్మ నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు గ్రీవెన్స్ మీటింగ్ ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే బివి,



ఎమ్మిగనూరు,మే 9 (శ్రీ చక్ర ):- ఎమ్మిగనూరు పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్ మీట్) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి కి రైతులు పలు సమస్యలపై విన్నవించారు.ముఖ్యంగా భూ వివాదాలు, వర్కింగ్ సిబ్బంది నియామక సమస్యలు, వాల్మీకి మహర్షి విగ్రహ స్థాపన వంటి అంశాలపై మొత్తం 15 అర్జీలు అందగా, వాటన్నింటిని త్వరగా పరిష్కరించాలని సంబంధిత శాఖాధికారులకు తెలియజేశారు. వీలైనంత త్వరగా ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా పరిష్కార మార్గాల ద్వారా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో సమావేశమై, గ్రామ మరియు వార్డు స్థాయిలో సంస్థాగత కమిటీ ఎన్నికల ప్రాధాన్యతపై చర్చించారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డుల పంపిణీ అంశాన్ని ప్రస్తావిస్తూ, ప్రతి కార్యకర్తకు కార్డు నిర్ధారితంగా అందేలా తగిన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఎమ్మెల్యే తో పాటు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ పై లీగల్ గా చర్యలు తీసుకుంటాం

### –కూలిన వాటర్ ట్యాంక్ పై–రాష్ట్ర ఆర్డబ్ల్యూఎస్ సీఈవో విచారణ



మంత్రాలయం, మే 9,(శ్రీచక్ర) : మంత్రాలయంలోని రాఘవేంద్ర పురంలో కూలిన వాటర్ ట్యాంక్ పై సమగ్ర విచారణ జరిపి లీగల్ గా కాంట్రాక్టర్ పై చర్యలు చేపడతామని రాష్ట్ర ఆర్డబ్ల్యూఎస్ సీఈవో హరిరామ నాయక్ తెలిపారు. శుక్రవారం సంబంధిత అధికారులు సర్పంచ్ భీమయ్య ఆధ్వర్యంలో కూలిన వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2017 నుంచి 2019 వరకు జల్ జీవన్ మిషన్ లో భాగంగా నాబార్డు నిధులు క్రింద కాంట్రాక్టర్ నిర్మాణ పనులను చేపట్టడం జరిగిందన్నారు. 2025 లో మంత్రాలయంలో నీటి సమస్య ఉండటంతో ట్యాంక్ కు నీటిని సరఫరా చేయటం జరిగిందన్నారు. అయితే నాణ్యత లోపం వల్ల వాటర్ ట్యాంక్ కుప్పకూలిందన్నారు. అలాగే మంత్రాలయంలో నిర్మించిన మరో రెండు వాటర్ ట్యాంక్ లను పరిశీలించి తక్షణమే విచారణ జరిపి కాంట్రాక్టర్ పైన తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.అయితే గతంలో వాటర్ ట్యాంక్ నిర్మాణాలపై అలసత్వం వహించిన కాంట్రాక్టర్ పై అధికారులు చర్యలు చేపట్టడం జరిగిందని అయితే దానిపై కాంట్రాక్టర్ స్టే తెచ్చుకున్నారని అన్నారు. కూలిన వాటర్ ట్యాంక్ పై పూర్తిగా విచారణ జరిపి కాంట్రాక్టర్ పై చర్యలు చేపట్టడమే కాక నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి త్వరలో చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## శ్రీ మఠంలో ఆర్ డబ్ల్యూఎస్ చీఫ్ ఇంజినీర్ హరేరామ నాయక్



మంత్రాలయం , మే 9, (శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనార్థం ఏపీ రాష్ట్ర చీఫ్ ఇంజినీర్ హరేరామ నాయక్ శుక్రవారం వచ్చారు. వీరికి మంత్రాలయం మండల ఆర్డబ్ల్యూఎస్ ఏఈ , వెంకట రమణ , సర్పంచ్ భీమయ్య స్వాగతం పలికారు. ముందుగా గ్రామ దేవత మంచాలమ్మ ను దర్శించుకొని , రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. వీరి వెంటనే వార్డు మెంబర్ రామాంజీ , శివ తదితరులు ఉన్నారు.

## ప్రగతి కోసం స్థాపించిన పార్టీ టీడీపీ - టిడిపి ఇంచార్జ్ ఎన్. రాఘువేంద్ర రెడ్డి

మంత్రాలయం, మే29, (శ్రీచక్ర) :కూటమి సుపరిపాలన అలాగే ప్రగతి అభివృద్ధి కోసం స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇన్ చార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కార్యాలయంలో మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి ప్రజల సమస్యలపై ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించారు. ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమానికి నాలుగు మండలల నుండి వందలమంది వచ్చారు.ఆధార్,భూ సమస్యలు గృహ సమస్యలు మరియు అనారోగ్య సమస్యలపై అలాగే ముస్లింలు మైనారిటీ విద్యార్థులకు మంత్రాలయం నియోజకవర్గం లో ఉర్దూ స్కూల్ ని ఏర్పాటు చేయాలని వినతులు అందజేశారు. వినతులు ఇచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అంటూ జిల్లా అధికారులకు, నియోజకవర్గ అధికారులకు మరియు మండల, గ్రామ స్థాయి అన్ని శాఖల అధికారులకు వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాలని టిడిపి ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి అధికారులకు సూచించారు.



# ప్రకృతి విపత్తులు ఎదుర్కోవడానికి అధికార యంత్రాంగం ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలి.-జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





భీమవరం మే 9 (శ్రీ చక్ర )విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులు, సిబ్బంది అవగాహనతో ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.శుక్రవారం భీమవరం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి విపత్తుల నిర్వహణపై అవగాహన శిక్షణా తరగతులను గూగుల్ మీట్ ద్వారా జిల్లా, డివిజన్, మండల, స్థాయి అధికారులు, సిబ్బందికి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ విపత్తుల కారణంగా జిల్లాలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలను ఈరోజు శిక్షణా తరగతుల ద్వారా తెలియజేయడం జరుగుచున్నదన్నారు. ప్రతి ఒక్కరు ప్రతి అంశాన్ని కూలంకషంగా అర్థం చేసుకొని క్షేత్రస్థాయిలో అమలు చేసేలా అవగాహన పొందాలన్నారు. మన జిల్లాలో వరదలు, తుఫానులు, ఉరుములు, మెరుపులు కారణంగా ఏ ఒక్క ప్రాణిని కోల్పోకూడదని, విపత్తుల సమాచారం మారుమూల ప్రాంతాలకు సైతం చేరే అంతగా వ్యవస్థను సిద్ధం చేసుకోవాలన్నారు. ఉరుములు, మెరుపులకు సంబంధించిన సందేశాలు రాష్ట్ర విపత్తుల శాఖ నుండి ఎప్పటికప్పుడు అందుకోవడం జరుగుచున్నదని, ఇటువంటి సమాచారాన్ని వ్యవసాయ భూముల్లో పనిచేస్తున్న కూలీలు, రైతులు, గొర్రెలు, పశువుల కాపరులు, అలాగే ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు వెంటనే చేరే విధంగా సిబ్బందిని కేటాయించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మే 4న అకస్మిక వర్షాలు కారణంగా నష్టాన్ని సమీక్షిస్తూ ఈ విషయమై స్పష్టమైన ఆదేశాలను జారీ చేయడం జరిగిందన్నారు. ఎవరైనా పిడుగు వలన చనిపోతే ఆ కేసును ఆడిట్ చేయాలని ఆదేశించారన్నారు. ఆడిట్ అంటే అక్కడ పనిచేస్తున్న వారికి పిడుగుల సమాచారం అందిందా లేదా, ఏమైనా ముందస్తు హెచ్చరికలు ఉన్నాయా ఇటువంటి సమాచారాన్ని క్రోడీకరించి నివేదికను అందజేయాల్సి ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రజలను అప్రమత్తం చేయడంలో జాగర్తగా వ్యవహరించాలని, అలసత్వంగా ఉంటే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈరోజు నిర్వహించిన అవగాహన తరగతులను గ్రామస్థాయిలో కూడా ఏర్పాటు చేసి తెలియజేయాలన్నారు. ఉరుములు లేదా పిడుగులతో కూడిన వర్షం సాధారణంగా 30 నిమిషాల నుండి గంట వరకు ఉంటాయని, ఎక్కడైనా కొద్దిసేపు భారీ వర్షం కురిపిస్తుందన్నారు. ఉరుములు/ పిడుగులతో కూడిన వర్షం పడటానికి వెచ్చని, తేమతో కూడిన పరిస్థితులు అత్యంత అనుకూలమైనవన్నారు. ఉరుములు/ పిడుగులలో దాదాపు 10 శాతం తీవ్రమైనవిగా వర్గీకరించబడి, కనీసం మూడు వంతుల అంగుళం వ్యాసం కలిగిన వడగళ్లను ఉత్పత్తి చేస్తుందని, గంటకు 58 మైళ్లు లేదా అంతకంటే ఎక్కువ వేగంతో గాలులు వీస్తాయన్నారు. బహిరంగ ప్రదేశంలో ఎత్తైన, విడిగా ఉన్న చెట్టు వంటివి మెరుపుకు సహజ వాహకాలుగా ఉంటాయన్నారు. బహిరంగ పొలాలు, బీచ్, నీటి మీద పడవలో ప్రయాణిస్తున్నప్పుడు, విడిగా, దూరంగా ఉన్న షెడ్లు లేదా బహిరంగ ప్రదేశాలలోని ఇతర చిన్న నిర్మాణాలు, ఏదైనా మెటల్-ట్రాక్టర్లు, వ్యవసాయ పరికరాలు, మోటార్ సైకిళ్ళు, సైకిళ్లు పడే అవకాశం ఎక్కువ ఉందన్నారు. పిడుగు లేదా మెరుపు పడుతున్న సందర్భంలో యంత్రాలు వాడడం, ఎత్తైన ప్రదేశాలకు వెళ్ళటం, గాలిపటం లాంటివి ఎగరవేయడం, నీటిలో ఈదడం, పొడవైన స్తంభాలు, చెట్లు వాటి కింద నిలబడడం ఎట్టి పరిస్థితుల్లో చేయకూడదన్నారు. ఉరుములు, మెరుపులు సమయంలో సురక్షిత భవనాలు, తదితర ప్రాంతాలకు చేరుకోవాలని, కారు లోపల ఉండడం, కిందకి వంగి కూర్చుని చెవులను మూసుకోవడం తదితరు జాగ్రత్తలను పాటించాలన్నారు.జూమ్ కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా గ్రామ వార్డు సచివాలయాల అధికారి వై.దోసిరెడ్డి, డ్వామా పి.డి డాక్టర్ కెసిహెచ్ అప్పారావు, డిపిఓ బి.అరుణశ్రీ, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి.శ్రీనివాసరావు, జిల్లాలోని అన్ని మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, వైద్య శాఖ సిబ్బంది, డ్వామా శాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దోమల మందు పిచికారిని పరిశీలించిన ఎమ్మెల్యే



జీలుగుమిల్లి మే 09 శ్రీ చక్ర మండలం లోని మారుమూల ఏజెన్సీ గ్రామాల్లో దోమల మందు విధిగా పిచికారి చేయాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి.బాలరాజు మలేరియా సిబ్బంది కి ఆదేశించారు.శుక్రవారం మండలంలో ని జీలుగుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి బర్రింకలపాడు గ్రామం లో మొదటి విడత దోమల మందు పిచికారి ని ఆయన పరిశీలించారు.ఈ సంధర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏజెన్సీ గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా విధిగా దోమల మందు ను పిచికారి చేయాలని సిబ్బంది ని ఆదేశించారు. పి హెచ్ సి వైద్యాధికారి బి.గాయత్రి మాట్లాడుతూ గ్రామస్తులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ, ఇళ్ళల్లోని కుండి లలో నీటి నిల్వలు లేకుండ,పాత టైర్లు,కొబ్బరి చిప్పలు లాంటివి ఇళ్ళల్లో లేకుండ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి పెద్దిరాజు, పంచాయితి కార్యదర్శి లు సి హెచ్ వీరలక్ష్మి, అశోక్ హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్,రవీంద్ర,బాలాజీ, ఏ ఎన్ ఎం ఆదిలక్ష్మి, ఆశ లు రాధ,జగదాంబ పాల్గొన్నారు.

## వసతి గృహాల్లోని పిల్లలను స్వంత బిడ్డల్లాగ చూసుకుని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలి – ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాదు.




– ...ఏలూరు,మే 09,(శ్రీ చక్ర ) రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు శనివారపేట లోని ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని శుక్రవారం సందర్శించారు. వండిన ఆహార పదార్థాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ పిల్లలకు సంరక్షణ,వైద్యం,విద్య,శిక్షణ అభివృద్ధి మరియు పునరావాసం కోసం ఈ గృహాన్ని ఏర్పాటు చేశారని ప్రతి నెల ఈ వసతి గృహాన్ని సందర్శించి బాలలకు అందుతున్న సేవలు, సౌకర్యాలపై విచారించాల్సి ఉందన్నారు.అందులో భాగంగా ఈరోజు వసతి గృహాన్ని సందర్శించడం జరిగిందని,అలాగే అబ్జర్వేషన్ హోమ్ లో ఉన్న బాలలకు అనగా చట్టంతో విభేదించిన బాలలకు అందుబాటులో ఉన్న న్యాయసహాయం పైన వసతులపైన అడిగి తెలుసుకోవడం జరిగిందని తెలిపారు.అలాగే బెయిల్ గ్రాంటు అయి పూచీ కత్తి పెట్టుకోలేని బాలలకు ప్రత్యామ్నాయ మార్గాలపై చర్చించాల్సి ఉందని తెలియజేశారు. అలాగే వసతి గృహంలో బాలురకు వేసవి సెలవులలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానిడకి సాంకేతిక విద్యను బోధించాలని వసతిగృహ అధికారులకు ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు సూచించారు.ఈ కార్యక్రమంలో వసతి గృహ అధికారి,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు....

## టిడిపి నేత గ్రంధి వెంకటరాజు మృతికి మంత్రి సుభాష్ సంతాపం

రామచంద్రపురం,మే 9 ( శ్రీచక్ర)తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గ్రంధి వెంకటరాజు అకాల మరణానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్(గ్భ్రా)ంతి వ్యక్తం చేశారు. శుక్రవారం అమరావతి నుంచి రామచంద్రపురం చేరుకున్న మంత్రి సుభాష్ నేరుగా గ్రంది ఇంటికి చేరుకొని, ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. మృత దేహంపై తెలుగుదేశం పార్టీ కండువాను కప్పి నివాళులు అర్పించి చివరి వీడ్కోలు పలికారు. గ్రంది వెంకటరాజు పార్టీకి చేసిన సేవలు అద్వితీయమని, నీతి, నిబద్ధత కలిగిన నాయకున్ని పార్టీ కోల్పోయింది అన్నారు. కష్టకాలంలో ఉన్న అయన కుటుంబానికి తాము అండగా ఉంటామని కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యనీ చెప్పారు. అలాగే ఆయన కుటుంబాన్ని మంత్రి తండ్రి, సత్యం, నియోజవర్గంలోని కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు.



## మాది ప్రజా ప్రభుత్వం- అర్జీలన్నీ పరిష్కరిస్తాం

### ప్రజా దర్బార్లో అర్జీలు స్వీకరించిన మంత్రి సుభాష్




రామచంద్రపురం,మే 9 (శ్రీచక్ర)తమది ప్రజా ప్రభుత్వమని, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తూ, ప్రజా దర్బార్ నిర్వహిస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. శుక్రవారం రామచంద్రపురంలో మంత్రి తన క్యాంపు కార్యాలయంలో ప్రజల సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ లో పాల్గొని వివిధ గ్రామాల నుంచి ప్రజల నుండి వచ్చిన అర్జీలు స్వీకరించారు. ప్రతి అర్జీలను క్షుణంగా పరిశీలించి తక్షణ చర్యలు గైకొంటామని మంత్రి సుభాష్ ఈసంధర్బంగా అర్జీదారులకు హామీ ఇచ్చారు. తనకు మూడు చక్రాల బండి కావాలని కోరుతూ ఒక దివ్యాంగుడు మంత్రి సుభాష్ ను కోరగా వెంటనే స్పందించిన మంత్రి తక్షణం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర పురోభివృద్ధి స్వర్ణాంధ్ర సాధన లక్ష్యంతో కూటమి ప్రభుత్వ పాలన ముందుకు సాగుతుందన్నారు. రామచంద్రపురంలోనే కాకుండా ప్రజా రాజధాని అమరావతిలోనూ ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో కూటమి పార్టీ కి చెందిన పలువురు నాయకులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన అర్జీదారులు పాల్గొన్నారు.

## జయహో.. ఆపరేషన్ సింధూర్.ఉగ్రవాదం అంతం లక్ష్యంగా త్రివిధ దళాలు - మంత్రి సుభాష్



రామచంద్రపురం,మే 9 (శ్రీచక్ర) ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రవాద నిర్మూలనే లక్ష్యంగా భారతీయ సాయుధ దళాలు చేస్తున్న దాడులను చూస్తుంటే చాలా గర్వంగాఉందని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. ఉగ్రదాడిలో మతం చూసి ప్రాణాలు తీయడం ఎంతో బాధాకరం. దేశ ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలో, సహకారంతో దెబ్బకు దెబ్బ తీసిన ఆర్మీ జవాన్లకు సలాం. ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్ స్థావరాలని ధ్వంసం చేసిన ఆర్మీ జవాన్లకు ఉద్యమ నమస్కారాలు. ఎంతో సాహసోపేతంగా ఆర్మీ జవాన్లు చేపట్టిన ఈ ఆపరేషన్ ఉగ్రవాదుల గుండెల్లో సింహస్వప్నంలా నిలిచింది. కోట్లాదిమంది భారతీయులు గర్వంగా తలపైకెత్తుకుని భారత్ కు జేజేలు పలుకుతున్నారు. త్రివిధ దళాలకు అండగా నిలుద్దాం. రాబోయే రోజుల్లో భారతదేశం వైపు చూడాలంటే ఉగ్రవాద సంస్థల గుండెల్లో వణుకు పుట్టి భయపడే పరిస్థితి ఉండాలి. ఇప్పటివరకు ఎన్నో అక్రమాలు చేసిన పాకిస్తాన్ ను వదిలిపెట్టాం.. ఇకనుంచి వదిలిపెట్టే ప్రసక్తే లేదు. ఖబర్దార్ పాకిస్తాన్ ద్రోహుల్లారా.. మా దేశమంతా ఒకేసారి "జై భారత్ "అనే నినదిస్తే ఆ శబ్దానికే సగం చస్తారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కుంగిపోయిన నేషనల్ హైవే

కర్నూలు, మే 9, కర్నూలు దగ్గర జాతీయ రహదారిపై ఊహించని ప్రమాదం! భూమి ఒక్కసారిగా కుంగిపోయి భారీ గుంత ఏర్పడటంతో వాహనదారులు ఆందోళన చెందారు. రహదారి పక్కనే ఇలా జరగడంతో పెను ప్రమాదం తప్పింది. అసలేం జరిగింది? సొరంగం తవ్వకాలే కారణమా? అధికారులు వెంటనే స్పందించి చర్యలు చేపట్టారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మరమ్మతులు చేస్తున్నారు. ఏపీలోని కర్నూలు దగ్గర నేషనల్ హైవేపై ఉన్నట్టుండి భారీ గుంత ఏర్పడింది. గురువారం సాయంత్రం దూపాడు దగ్గర రింగురోడ్డు వద్ద బెంగళూరు-హైదరాబాద్ నేషనల్ హైవే-44పై భూమి కుంగిపోయింది. ఆరు మీటర్ల వెడల్పు, పదహారు మీటర్ల లోతులో పెద్ద గొయ్యి ఏర్పడింది. హైవే పక్కన రోడ్డు కుంగిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. పోలీసులు వెంటనే ఆ మార్గంలో వాహనాల రాకపోకలను నిలిపివేశారు. సూరత్ నేషనల్ హైవే నిర్మాణంలో భాగంగా భూగర్భంలో సొరంగాలు తవ్వుతున్నారు. ఈ క్రమంలో మట్టి క్రమంగా సొరంగంలో పడిపోయి గొయ్యి ఏర్పడిందని చెబుతున్నారు. కాంట్రాక్ట్ సంస్థ ఈ సొరంగ మార్గం నిర్మాణ పనులు చేస్తోంది. ఈ విషయాన్ని అధికారులు గుర్తించారు.హైవేలో గుంత ఏర్పడటంతో.. కొన్ని వాహనాలను మరో దారిలో పంపించారు. అయినా చాలా వాహనాలు రాత్రి ఎనిమిది గంటల వరకు అక్కడే ఉండిపోవాల్సి వచ్చింది. రోడ్డు కుంగిన చోట దగ్గరలోనే భారీ బ్రిడ్జి ఉంది.. ఈ రోడ్డు మరింత కుంగితే వంతెన కూలిపోయే ప్రమాదం ఉందని అధికారులు భయపడ్డారు. వెంటనే స్పందించిన అధికారులు గొయ్యిని పూడ్చే బాధ్యతను ఓ కాంట్రాక్ట్ సంస్థకు అప్పగించారు. ఈ మార్గంలో శుక్రవారం తెల్లువారుజాము నుంచి రాకపోకలను పూర్తిస్థాయిలో పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని పీడీ తరుణ్ తెలిపారు.మరోవైపు రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా 'నల్లమల ఘాట్‌లో రహదారిని 10 మీటర్లు వెడల్పు చేయాలని.. పిన్నాపురం- సంజీవనగర్ తండాల మధ్య ప్రతిపాదించారు. ఇందులో 7 మీటర్ల వెడల్పుతో తారురోడ్డు, ఇరువైపులా 1.5 మీటర్ల చొప్పున ఫుట్‌పాత్ నిర్మాణానికి కూటమి ప్రభుత్వం రూ.3 కోట్లు మంజూరు చేసింది. అలాగే ఉమ్మడి కర్నూలు జిల్లాలో నేషనల్ హైవేలు, స్టేట్ హైవేలు, ప్రధానమైన రోడ్లపై కూడా ఏపీ ప్రభుత్వం ఫోకస్ పెట్టింది.

## సర్పంచ్ సతీష్ రావు ఆధ్వర్యంలో భారత సైన్యానికి సంఘీభావం




రామచంద్రపురం,మే 9 ( శ్రీచక్ర)రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో భారత సైన్యానికి సంఘీభావం తెలియజేస్తూ పలువురు ఆపరేషన్ సింధూర్ సెథల్యూట్ చేస్తూ, జయహో భారత్,పాకిస్తాన్ ఉగ్రవాదులు నశించాలని అని నినాదాలు చేస్తూ గ్రామ వీధులలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కాశ్మీర్ పహల్గామాలో పాకిస్తాన్ ఉగ్రవాదుల చేసిన దాడులకు ప్రతీకారంగా మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు మహిళా ఆర్మీ నాయకత్వంలో చేసిన ఆపరేషన్ సింధూర్ విజయవంతమై పాకిస్తాన్ ఉగ్రవాదుల శిబిరాలను ద్వసం చేసి ఉగ్రవాదులను అంతం చేసిన మహిళా ఆర్మీ నాయకత్వాన్నీ అభినందించారు.అదేవిధంగా మన భారత త్రిదళాల క్షేమాన్ని కోరుతూ భగవంతుణ్ణి ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో వి ఆర్ ఓ నరహరశెట్టి సర్తిబాబాబు, సచివాలయం, డ్వాక్రా, రెవిన్యూ సిబ్బంది,ఉపాధి హామీ కార్మికులు,గ్రామ ప్రజలు,యువత తదితరులు పాల్గొన్నారు.

## మోడరన్ లో స్ఫూర్తి దాయకంగా పాలీసెట్ అవార్డుల ప్రధానం



రామచంద్రపురం ,మే 9 (శ్రీచక్ర)గత నెల ఏప్రిల్ 28 న మోడరన్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన మోడరన్ మోడల్ పాలీసెట్ కి విశేష స్పందన వచ్చింది. ఈ నేపథ్యంలో మోడరన్ పాలీసెట్ లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు శుక్రవారం మోడరన్ విద్యాసంస్థల ఆవరణలో జరిగిన అభినందన కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్ పర్సన్ జి. శ్రీదేవి శ్రీధర్ నగదు పురస్కారం, షీల్డ్, అందజేసి ఆత్మీయంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఛైర్ పర్సన్ మాట్లాడుతూ గత 47 విద్యాసంవత్సరాలుగా మోడరన్ అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు గ్రామీణ ప్రాంత విద్యార్థులను విజేతలుగా తీర్చిదిద్దుతూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని ఈసంధర్బంగా కొనియాడారు. అనంతరం మోడరన్ అధినేత జి. వి రావు మాట్లాడుతూ అకాడమిక్ స్టడీస్ తో పాటు విద్యార్థులకు పోటీ పరీక్షల పట్ల అవగాహన కలిగించేలా మోడరన్ కాంపిటీటివ్ సెల్ నిర్వహిస్తున్నమన్నారు. కార్యక్రమంలో సూర్యా స్కూల్ కరెస్పాండంట్ డి. సత్తిబాబు, మోడరన్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణ సంస్థ ఇన్చార్జి పిడి గజ్జెల పిచ్చయ్యకు ఈఈ గా ప్రదోన్నతి..

భీమవరం మే 9( శ్రీ చక్ర )పశ్చిమగోదావరి జిల్లా గృహ నిర్మాణ సంస్థ ఇన్చార్జి ప్రాజెక్టు డైరెక్టర్ గా పనిచేస్తున్న గజ్జెల పిచ్చయ్యకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పదోన్నత కల్పిస్తూ రాష్ట్ర గృహనిర్మాణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్ ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని శుక్రవారం హౌసింగ్ ఇంచార్జ్ పిడి పిచ్చయ్య మర్యాదపూర్వకంగా కలిసి పదోన్నతి విషయాన్ని తెలియజేసినారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిచ్చయ్యను అభినందిస్తూ జిల్లాలో గృహ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేయాలని, మే నెలాఖరు నాటికి ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేసి, జూన్ లో గృహ గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని సూచించారు.డిప్యూటీ ఎగ్జిక్యూటిఎ గృహ నిర్మాణ సంస్థ అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

# యాక్టివ్ పాలిటిక్స్ కు దూరమేనా...



విజయవాడ, మే 9, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకోన్నారని తెలిసింది. ఇక దేశ రాజకీయాల వైపు చూస్తున్నారా? కేంద్ర మంత్రిగా వెళ్లాలనుకుంటున్నారా? అంటే జరుగుతున్న పరిణామాలు అదే చెబుతున్నాయి. రానున్న కాలంలో ఇక్కడ జనసేన, టీడీపీ, బీజేపీ కలసి పోటీ చేసినప్పటికీ తాను రాష్ట్ర రాజకీయాల నుంచి దూరంగా ఉండాలని ఆయన భావిస్తున్నట్లు తెలిసింది. ఆంధ్రప్రదేశ్ లో ఉప ముఖ్యమంత్రిగా ఉండే కంటే కేంద్రంలో మంత్రి పదవి తీసుకుని దేశ వ్యాప్తంగా పర్యటిస్తూ ఇటు బీజేపీతో పాటు జనసేనను కూడా బలోపేతం చేయాలని ఆయన భావిస్తున్నారని అంటున్నారు. అందుకోసమే తన సోదరుడు నాగబాబును ఇక్కడి పార్టీని పర్యవేక్షించేందుకు ఎమ్మెల్సీ చేశారంటున్నారు.ఆంధ్రప్రదేశ్ లో ఎన్నాళ్లున్నా ఇక ఉప ముఖ్యమంత్రి పదవితో సరిపెట్టుకోవాల్సి వస్తుంది. పార్టీ అభిమానులు, కాపు సామాజికవర్గం నుంచి తనను ముఖ్యమంత్రి కావాలని బలంగా కోరుకుంటున్నారు. కానీ అనుభవం ఉన్న చంద్రబాబు ఉన్నసమయంలో తాను ముఖ్యమంత్రి పదవి చేపట్టలేరు. అందుకే పవన్ కల్యాణ్ కూడా తరచూ మరో పదిహేనేళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉండి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని చెబుతున్నారంటున్నారు. చంద్రబాబు ఇక్కడ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ తాను కేంద్ర మంత్రిగా వెళితే రాష్ట్రానికి కూడా కొంత ప్రయోజనం చేకూరుతుందని భావిస్తున్నారు. దీంతో పాటు ఇక్కడ తన సోదరుడు నాగబాబును మంత్రిని చేస్తే ఆయన పార్టీతో పాటు కూటమి నేతలకు దగ్గరగా ఉండే అవకాశముంటుందని ఆలోచిస్తున్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పదవి అంటే ఆరోవేలుగా అందరూ అభివర్ణిస్తారు.మంత్రికి మించి ఉప ముఖ్యమంత్రికి ప్రత్యేకించి ఎటువంటి అధికారాలుండవు. అదే కేంద్ర మంత్రి అయితే ముఖ్యమంత్రి తో సమానమైన హోదా ఉంటుంది. దీంతో పాటు ప్రొటోకాల్ కూడా ఉంటుంది. చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం, తనను అభిమానించడం వల్లనే కొంత ప్రాధాన్యత ఇస్తున్నా ఈ పదవి అంటేనే పవన్ కల్యాణ్ కు మొహం మొత్తిందని అంటున్నారు. ఎన్నాళ్లు చేసినా ఉప ముఖ్యమంత్రి పదవితో సరిపెట్టుకోవాల్సి వస్తుంది తప్ప ఎదుగుదల ఉండదని, అదే మోదీ కేబినెట్ లోకి వెళితే కొంత ఇమేజ్ కూడా పెరుగుతుందని పవన్ కల్యాణ్ భావిస్తున్నారని సమాచారం. అయితే ఇప్పటికిప్పుడు కాకపోయినా వచ్చే ఎన్నికల్లో పార్లమెంటు కు పోటీ చేయాలన్న ఆలోచన చేస్తున్నారని అంటున్నారు.మరోసారి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి ఖచ్చితంగా వస్తుందన్న నమ్మకమే ఈ ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది. అందుకే పవన్ కల్యాణ్ బీజేపీ లైన్ లోకి వెళ్లారంటున్నారు. సనాతన ధర్మం అంటూ ఆయన నినాదాన్నిచేయడం కూడా ఇందులో భాగమేనని చెబుతున్నారు. మరొకవైపు నరేంద్ర మోదీ కూడా తనంటే మంచి అభిప్రాయం ఉంది. మోదీ గుడ్ లుక్స్ లో ఉన్నారు. ఈ సమయంలో మోదీ కేబినెట్ లో మంత్రిగా చేరితే కొంత వెసులుబాటు దొరుకుతుందని, రాష్ట్ర రాజకీయాలకు అవసరమైతే తర్వాత రావచ్చన్న యోచనలో పవన్ కల్యాణ్ ఉన్నారంటున్నారు. మొత్తం మీద పవన్ కల్యాణ్ వచ్చే ఎన్నికల్లో కాకినాడ పార్లమెంటు నుంచి పోటీ చేస్తారన్న ప్రచారం కూడా ఊపందుకుంది.

## జనాలకు దూరంగా మంత్రులు

నెల్లూరు, మే 9, కేవలం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రమే యాక్టివ్ గా ఉంటే సరిపోదు. మంత్రివర్గంలోని అందరు సభ్యులు సమిష్టిగా అడుగులు వేస్తేనే కూటమి ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో గట్టెక్కుతుంది. వన్ మ్యాన్ షో ఇప్పుడు పనికి రాదు. గత ప్రభుత్వంలో జరిగిన లోటు పాట్లు ఈ ప్రభుత్వంలో కంటిన్యూ అవుతున్నాయి. చంద్రబాబు నాయుడు ఏ జిల్లాకు వెళ్లినా అక్కడ పార్టీ నేతలు, కార్యకర్తలతో మాత్రం ఖచ్చితంగా సమావేశమవుతున్నారు. కానీ మంత్రులకు మాత్రం తీరిక లేదు. రిబ్బన్ కట్ చేసి జిల్లాల నుంచి వెనుదిరిగి వస్తున్నారు. దీంతో చంద్రబాబు మంత్రుల విషయంలో గత కొన్ని నెలలు చేస్తున్న హెచ్చరికలు కూడా పనిచేయడం లేదన్నది తెలుగుదేశం పార్టీ లో వినిపిస్తున్న టాక్.అనేక జిల్లాల్లో టీడీపీ నేతల మధ్య వైరం తారా స్థాయికి చేరుకుంది. ఒకరంటే ఒకరికి పడటం లేదు. ఎమ్మెల్యేలు కూడా ముఖ్యనేతలను, కార్యకర్తలను కలుపుకుని వెళ్లడం లేదు. ఇసుక, మద్యం వంటి వ్యాపారాల్లో కొందరు ఎమ్మెల్యేలు ఉండి పార్టీ నేతలను, కార్యకర్తలను పట్టించుకోవడం లేదు. ఈ విషయంపై పార్టీ కేంద్ర నాయకత్వానికి అనేక ఫిర్యాదులు అందుతున్నాయి. అనేక చోట్ల గ్రూపులుగా విడిపోయి పార్టీ పిలుపు నిచ్చిన కార్యక్రమాలు కూడా వేర్వేరుగా జరుపుకుంటున్నారు. ఈ విషయం మంత్రుల దృష్టికి వచ్చినా పట్టించుకోవడం లేదు. జిల్లా ఇన్ ఛార్జి మంత్రులు కానీ, ఆ జిల్లాకు చెందిన మంత్రులు కానీ తమకెందుకు వచ్చిందన్న ధోరణిలో ఉన్నారుమరొకవైపు కూటమి నేతల మధ్య కూడా సయోధ్య లేదు. అనేక జిల్లాల్లో విడివిడిగానే పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఎవరి జెండా వారిదే. ఎవరి అజెండా వారిదే. ఈ విషయంలోనూ మంత్రలు పట్టించుకోవడం లేదు. చంద్రబాబు పార్టీ అధినేతగా చిన్న చిన్న విషయాలను సర్దు చాటు చేసే సమయం ఉండదు. వాటిని మంత్రులు దగ్గరుండి సమయం వెచ్చించి కూర్చుని మనసు పెట్టి పని చేస్తే చాలా వరకూ విభేదాలు సమసిపోతాయి. చిన్న చిన్న సమస్యలే అయినా వాటిని పరిష్కరించే వారు లేక మరింత తీవ్రమై గ్యాప్ పెరిగి పార్టీకి నష్టం చేకూర్చే విధంగా తయారవుతున్నాయి. ఈ ప్రభావం వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా ఉండే అవకాశముంది.మంత్రులకు ఫ్రీ హ్యాండ్ లేదా? అంటే దానికి పార్టీ నాయకత్వం నుంచి ఒకటే సమాధానం వస్తుంది. అసలు సమస్యపై దృష్టి పెడితే కదా? అది తీవ్రమైనదా? లేదా చిన్న సమస్య అని తెలిసేది అని సీనియర్ నేత ఒకరు వ్యాఖ్యానించారు. అసలు ప్రయత్నించకపోవడమే ఈ పరిస్థితికి కారణమని అంటున్నారు. గతంలోనూ వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నియోజకవర్గాలలో పార్టీ నేతల మధ్య నెలకొన్న విభేదాలే మొన్నటి ఎన్నికల్లో ఆ పార్టీ కొంప ముంచాయి. ఇప్పుడు అదే పరిస్థితి టీడీపీలోనూ ఉంది. అందుకే మంత్రి వర్గ సమావేశంలో చంద్రబాబు ఈ విషయంలో మంత్రులకు క్లాస్ పీకారని చెబుతున్నారు. ఏదైనా పెద్ద సమస్య ఉంటే తన వద్దకు తేవాలని, చిన్న సమస్యలను అక్కడిక క్కడే పరిష్కరించాలని చెబుతున్నా మంత్రులు చెవికి ఎక్కించుకోవడం లేదు.

## సీనియర్లు రాజకీయ సన్యాసం



విశాఖపట్టణం, మే 9 వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దూకుడుగా నిర్ణయాలు తీసుకుంటోంది. ఓటమి నుంచి చాలా రకాలుగా గుణ పాఠాలు నేర్చుకుంది. ముఖ్యంగా అధినేత జగన్మోహన్ రెడ్డి ఓటమి బాధ నుంచి బయటకు వచ్చారు. పార్టీని నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రాజకీయంగా కూడా వేగం పెంచుతున్నారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న తరుణంలో ప్రజల మధ్యకు వచ్చి పోరాటం చేయాలని భావిస్తున్నారు. త్వరలో జిల్లాల పర్యటనకు సిద్ధపడుతున్నారు. పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలని చూస్తున్నారు. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా పరిశీలకులను నియమించారు. జిల్లా అధ్యక్షులతో సమన్వయం చేసుకొని పార్టీని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అనుబంధ విభాగాలను భర్తీ చేయాలని చూస్తున్నారు. ఇవి కొలిక్కి వచ్చిన తరువాత జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టనున్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్లీనరీని వచ్చే ఏడాది జూలైలో నిర్వహించాలని భావిస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. జూలై 8న వైయస్సార్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించాలని ఒక నిర్ణయానికి వచ్చారు. పార్టీ ముఖ్య నేతల సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఒకరకంగా పార్టీ ప్లీనరీని ఎన్నికల శంఖారావంగా జగన్ భావిస్తున్నారు. అందుకే ఘనంగా నిర్వహించి పార్టీ శ్రేణులతో పాటు ప్రజలకు ఎన్నికల పిలుపు ఇవ్వాలని చూస్తున్నారు. తెలుగుదేశం మహానాడు తరహాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్లీనరీని నిర్వహించాలని చూస్తున్నారు. తద్వారా 2027 పాదయాత్ర ప్రకటన బహిరంగంగా అక్కడే ఇవ్వాలని భావిస్తున్నారు. 2017లో పాదయాత్ర ప్రకటన ఇలానే ప్లీనరీలో చేశారు.ఈసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్లేనరీని ఉభయగోదావరి జిల్లాలో నిర్వహించాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. 2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉభయ గోదావరి జిల్లాలో భారీ మూల్యం చెల్లించుకుంది. కనీసం ఖాతా తెరవలేదు. టిడిపి కూటమి క్లీన్ స్వీప్ చేసింది. జనసేన హవా ఇక్కడ కనిపిస్తోంది. ఇక్కడ ఆ రెండు పార్టీలతో పోలిస్తే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలహీనంగా ఉంది. పైగా వైయస్సార్ కాంగ్రెస్ కీలక నేతలంతా పార్టీకి గుడ్ బై చెప్పారు. పార్టీ శ్రేణులు సైతం తీవ్ర నిరాశతో ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో అక్కడ ప్లీనరీ నిర్వహించడం ద్వారా.. సరికొత్త సంకేతాలు పంపించాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారుప్రస్తుతం ఉభయగోదావరి జిల్లాల్లో కూటమి పార్టీల మధ్య సరైన సమన్వయం లేదు. ఒక్క పిఠాపురంలో తప్పించి.. మిగతా నియోజకవర్గాల్లో విభేదాలు కొనసాగుతున్నాయి. దానిని క్యాష్ చేసుకోవడం ద్వారా.. అసంతృప్త నేతలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు తిప్పాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. 2029 ఎన్నికల్లో ఉభయగోదావరి జిల్లాలే కీలకమని భావిస్తున్నారు. అందుకే అక్కడ ప్లీనరీ నిర్వహించాలని సూత్రప్రాయంగా ఒక నిర్ణయానికి వచ్చారు.

## ఇక సీరియస్ యాక్షన్



విజయవాడ, మే 9, వైసీపీ అధినేత వైఎస్ జగన్ నేడు తరచూ ఒకే మాట చెబుతున్నారు. తాను మారానని అంటున్నారు. అంటే గతంలో తాను చేసిన తప్పులేమిటో ఆయన అర్థం చేసుకునట్లే ఉంది. ఎందుకంటే మారానంటూ ఆయన ఏ నేతలతో సమావేశమైనా ఇదేరకమైన వ్యాఖ్యలు చేస్తున్నారు. నేతలకు దూరంగా ఉండటం, కార్యకర్తలతో టచ్ మీ నాట్ అంటూ వ్యవహరించడంతో పాటు ప్రజలకు కూడా దూరమై కేవలం తాడేపల్లి లోని క్యాంప్ కార్యాలయానికే ఆయన అధికారంలో ఉన్న ఐదేళ్ల పాటు పనిచేశారు. అప్పుడు ఎవరి మాట చెవికెక్కించుకోలేదు. అధికారులను చుట్టూపెట్టుకుని వారు ఆడినట్లే ఆడారు. దాని ఫలితంగానే దారుణమైన ఓటమిని చవి చూడాల్సి వచ్చింది.దీంతో పాటు చుట్టూ కోటరీ కూడా జగన్ ఓటమికి కారణమయింది. క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులు జగన్ దృష్టికి వారు తీసుకెళ్లలేదు. అంతేకాదు.. జగన్ ఏం చెప్పినా దానికి ఊ కొట్టడమే తప్పించి అలా కాదు.. ఇలా చేస్తే బాగుంటుందన్న సలహాలు, సూచనలు చేసిన వారు కూడా లేరు. అసలు జగన్ వింటారని అనుకోలేం కానీ కానీ కనీసం ఆ ప్రయత్నం చేసిన నేతలు కూడా లేరు. అధికారంలో ఉన్నప్పుడు ఆ వ్యవహారం నడిచింది. అయితే అధికారం కోల్పోయిన తర్వాత తాను ఏం తప్పులు చేశారో ఇప్పుడు అర్థమవుతుంది. తాను తీసుకున్న నిర్ణయాలతో ఎంత మంది బాధపడ్డారు.. తన విజయం కోసం పనిచేసిన వారే ఆర్థికంగా నష్టపోయారన్న విషయం జగన్ కు ఇప్పటి కాని తెలిసి రాలేదుదీంతో రాష్ట్రంలో సంక్షేమ పథకాలను భారీ స్థాయిలో అమలు చేసినా ప్రజలు గెలిపించకపోవడానికి అనేక కారణాలున్నాయి. నలభై శాతం ఓట్లు వచ్చాయని, మూడు పార్టీలు కలవడంతోనే కూటమి గెలిచిందని నచ్చ చెప్పుకున్నప్పటికీ నాడు తాను చేసిన పనుల కారణంగానే పది శాతం ఓట్లు పూర్తిగా దూరమయ్యాయన్నది అర్థమయింది. ప్రధానంగా మధ్యతరగతి, కొన్ని సామాజికవర్గాల వారిని జగన్ కావాలని దూరం చేసుకున్నారు. ఇక అనేక చోట్ల వైసీపీ ఎమ్మెల్యేలు, కొందరు నేతలు భూ కబ్జాలకు పాల్పడుతున్నా పట్టించుకోలేదు. ఒకటి రెండు ఫిర్యాదులు వచ్చినా భూ కబ్జాలు చేసిన వారిని వెనకేసుకు వచ్చారు. దీంతో తమఆస్తులకు రక్షణ లేకుండా పోయిందన్న అభద్రత నెలకొంది.మరొక వైపు వాలంటీర్లు దారుణంగా పార్టీని దెబ్బతీశారు. తాజాగా మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ కూడా వాలంటీర్ల వల్లనే తాము ఓడిపోయామని చెప్పారంటే జగన్ కు అర్థం కాకుండా ఉంటుందా? వాలంటీర్లే అన్నీ పనులు చేస్తుంటే కార్యకర్తలతో ప్రజలకు పనిలేకుండా పోయింది. ఎమ్మెల్యేలు ఉత్సవ విగ్రహాలుగా మారిపోయారు. దీంతో మరొకసారి తాను గెలుద్దామని అనుకుంటే.. వాలంటీర్లు కూడా ఎన్నికల్లో సహకరించకుండా ఎన్నికల కమిషన్ ఆంక్షలు విధించింది. దీంతో ఓటర్లు చంద్రబాబు ఇచ్చిన హామీలకు అటు వెళ్లిపోయారు. ఇప్పుడు జగన్ మారారంటున్నారు. అధికారంలోకి వస్తే తాను కార్యకర్తలకు పెద్దపీట వేస్తానని చెబుతున్నారు. వారికి ప్రాధాన్యత ఇస్తానని అంటున్నారు. అదే సమయంలో తనను నమ్ముకున్న వారికి అన్యాయం చేయనని పదే పదే చెబుతున్నారు. మరి ఏం జరుగుతుందన్నది భవిష్యత్ సమాధానం చెప్పాల్సి ఉంటుంది.

## ఉభయగోదావరి జిల్లాలే లక్ష్యంగా పావులు

కాకినాడ, మే 9, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దూకుడుగా నిర్ణయాలు తీసుకుంటోంది. ఓటమి నుంచి చాలా రకాలుగా గుణ పాఠాలు నేర్చుకుంది. ముఖ్యంగా అధినేత జగన్మోహన్ రెడ్డి ఓటమి బాధ నుంచి బయటకు వచ్చారు. పార్టీని నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రాజకీయంగా కూడా వేగం పెంచుతున్నారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న తరుణంలో ప్రజల మధ్యకు వచ్చి పోరాటం చేయాలని భావిస్తున్నారు. త్వరలో జిల్లాల పర్యటనకు సిద్ధపడుతున్నారు. పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలని చూస్తున్నారు. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా పరిశీలకులను నియమించారు. జిల్లా అధ్యక్షులతో సమన్వయం చేసుకొని పార్టీని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అనుబంధ విభాగాలను భర్తీ చేయాలని చూస్తున్నారు. ఇవి కొలిక్కి వచ్చిన తరువాత జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టనున్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్లీనరీనివచ్చే ఏడాది జూలైలో నిర్వహించాలని భావిస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. జూలై 8న వైయస్సార్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించాలని ఒక నిర్ణయానికి వచ్చారు. పార్టీ ముఖ్య నేతల సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఒకరకంగా పార్టీ ప్లీనరీని ఎన్నికల శంఖారావంగా జగన్ భావిస్తున్నారు. అందుకే ఘనంగా నిర్వహించి పార్టీ శ్రేణులతో పాటు ప్రజలకు ఎన్నికల పిలుపు ఇవ్వాలని చూస్తున్నారు. తెలుగుదేశం మహానాడు తరహాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్లీనరీని నిర్వహించాలని చూస్తున్నారు. తద్వారా 2027 పాదయాత్ర ప్రకటన బహిరంగంగా అక్కడే ఇవ్వాలని భావిస్తున్నారు. 2017లో పాదయాత్ర ప్రకటన ఇలానే ప్లీనరీలో చేశారు.ఈసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్లేనరీని ఉభయగోదావరిజిల్లాలో నిర్వహించాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. 2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉభయ గోదావరి జిల్లాలో భారీ మూల్యం చెల్లించుకుంది. కనీసం ఖాతా తెరవలేదు. టిడిపి కూటమి క్లీన్ స్వీప్ చేసింది. జనసేన హవా ఇక్కడ కనిపిస్తోంది. ఇక్కడ ఆ రెండు పార్టీలతో పోలిస్తే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలహీనంగా ఉంది. పైగా వైయస్సార్ కాంగ్రెస్ కీలక నేతలంతా పార్టీకి గుడ్ బై చెప్పారు. పార్టీ శ్రేణులు సైతం తీవ్ర నిరాశతో ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో అక్కడ ప్లీనరీ నిర్వహించడం ద్వారా.. సరికొత్త సంకేతాలు పంపించాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారుప్రస్తుతం ఉభయగోదావరి జిల్లాల్లో కూటమి పార్టీల మధ్య సరైన సమన్వయం లేదు. ఒక్క పిఠాపురంలోతప్పించి.. మిగతా నియోజకవర్గాల్లో విభేదాలు కొనసాగుతున్నాయి. దానిని క్యాష్ చేసుకోవడం ద్వారా.. అసంతృప్త నేతలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు తిప్పాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. 2029 ఎన్నికల్లో ఉభయగోదావరి జిల్లాలే కీలకమని భావిస్తున్నారు. అందుకే అక్కడ ప్లీనరీ నిర్వహించాలని సూత్రప్రాయంగా ఒక నిర్ణయానికి వచ్చారు.గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతంపై దృష్టి పెట్టారు జగన్మోహన్ రెడ్డి. వైయస్సార్ కాంగ్రెస్ నాయకులకు దిశ నిర్దేశం చేశారు. 2029లో కూటమి తిరిగి అధికారంలోకి వచ్చే అవకాశం లేదని జగన్మోహన్ రెడ్డి తేల్చేశారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారని దుయ్యబట్టారు. కేసులకు భయపడితే రాజకీయం చేయలేమని ఒక నిర్ణయానికి వచ్చారు. పార్టీని పూర్తిగా బలోపేతం చేయడంపై దృష్టి పెట్టాలని పార్టీ నేతలకు ఆదేశించారు. 2027 నుంచి పాదయాత్ర 2.0 ప్రారంభిస్తానని కూడా ప్రకటించారు. పార్లమెంటరీ పరిశీలకులు జిల్లా అధ్యక్షులతో కలిసి పని చేయాలని ఆదేశించారు. పార్టీ కమిటీల నియామకాల్లో ఆయా జిల్లా అధ్యక్షులతో కలిసి పని చేయాలని కూడా సూచించారు.2019 ఎన్నికలకు ముందు ఉన్న వాతావరణం క్రియేట్ చేయాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. ఒకవైపు పాదయాత్ర ద్వారా ప్రజలతో మమేకమై.. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని చూస్తున్నారు. అదే సమయంలో ప్రజల్లో ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకతను వైయస్సార్ కాంగ్రెస్ వైపు టర్న్ చేయాలని భావిస్తున్నారు. మరోవైపు చంద్రబాబు విషయంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. క్యాడర్ కూడా నా దగ్గర నుంచి చంద్రబాబు తరహా రాజకీయాలు ఆశిస్తున్నారని చెప్పుకొచ్చారు. అయితే జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర ప్రకటనపై భిన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.

## శ్రీలక్ష్మికి కలిసి రాని కాలం

అనంతపురం, మే 9, ఓబులాపురం మైనింగ్ కేసులో గాలి జనార్దన్ రెడ్డి తో పాటు మరో ఐదుగురికి జైలు శిక్ష పడిన సంగతి తెలిసిందే. అయితే అంతకుముందే సీనియర్ ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మి ఈ కేసు నుంచి బయటపడ్డారు. కానీ ఆమె తాజాగా చిక్కుల్లో పడ్డారు. ఈ కేసు విషయంలో సుప్రీంకోర్టు నుంచి ఆమెకు షాకింగ్ న్యూస్ వచ్చింది. ఈ కేసు నుంచి గతంలో శ్రీలక్ష్మికి తెలంగాణ హైకోర్టు డిశ్చార్జ్ చేసింది. కానీ హైకోర్టు తీర్పును పక్కన పెట్టిన సుప్రీం కోర్టు.. ఈ కేసులో తీర్పుతో సంబంధం లేకుండా శ్రీ లక్ష్మి పాత్ర పై విచారణ చేయాలని ఆదేశించింది. మరో నెలలో విచారణ పూర్తి చేయాలని సూచించింది. ఓబులాపురం మైనింగ్ పేరుతో గాలి జనార్దన్ రెడ్డి దోపిడీకి పాల్పడ్డారన్న ఆరోపణల మేరకు ఈ కేసు విచారణ సాగింది. ఆ సమయంలో మైనింగ్ శాఖ ఉన్నతాధికారిగా శ్రీలక్ష్మి ఉన్నారు. అర్హత లేకపోయినా గాలి జనార్దన్ రెడ్డికి లీజులు కట్టబెట్టారన్న ఆరోపణలతో.. శ్రీలక్ష్మి పై సిబిఐ కేసులు నమోదు చేసింది.ఓబులాపురం మైనింగ్ కు సంబంధించి శ్రీలక్ష్మి భారీగా అవినీతికి పాల్పడ్డారు అన్న ఆరోపణలు ఉన్నాయి. గాలి జనార్దన్ రెడ్డి నుంచి పెద్ద ఎత్తున ఆర్థిక ప్రయోజనాలు పొందినట్లు కూడా సిబిఐ గుర్తించింది. అయితే ఈ కేసుతో తనకు ఏ సంబంధం లేదని మొదట సిబిఐ కోర్టులో డిశ్చార్జ్ పిటిషన్ వేశారు. కానీ సిబిఐ కోర్టు కొట్టి వేసింది. అదే పిటీషన్ ను హైకోర్టులో వేశారు. దీంతో 2022లో ఆమెను కేసు నుంచి డిశ్చార్జ్ చేస్తూ హైకోర్టు తీర్పు చెప్పింది. దీంతో ఓబులాపురం మైనింగ్ కేసులో శ్రీలక్ష్మి క్లీన్ చీట్ పొందగలిగారు. దీనిని సవాల్ చేస్తూ సిబిఐ సుప్రీం కోర్టులో పిటిషన్ వేసింది. గత కొద్దిరోజులుగా దీనిపై విచారణ కొనసాగుతోంది.కీలక ఆధారాలు చూపడంతో.. సుప్రీంకోర్టుకసిబిఐ కీలక ఆధారాలు చూపింది. హైకోర్టు తాము చూపించిన ఆధారాలను పరిగణలోకి తీసుకోకుండా డిశ్చార్జ్ చేసినట్లు పిటిషన్ లో పేర్కొంది సిబిఐ. విచారణ జరిపిన సుప్రీంకోర్టు హైకోర్టు ఇచ్చిన తీర్పును పక్కన పెట్టింది. మూడు నెలల్లోగా విచారణ చేయాలని సూచించింది. ఆమె నేరప్రమేయంపై సాక్షాలు ఉంటే దోషిగా తేల్చి శిక్ష ఖరారు చేయనున్నారు. ఓబులాపురం మైనింగ్ కేసులో గాలి జనార్దన్ రెడ్డికి సిబిఐ కోర్టు ఏడేళ్ల పాటు జైలు శిక్ష విధించింది. ఆ మరుసటి రోజు శ్రీలక్ష్మి విషయంలో తీర్పు రావడం విశేషం. కర్ణాటక, ఏపీ సరిహద్దుల్లో ఐరన్ ఓర్ ను ఇష్టం వచ్చినట్లుగా తవ్వేసి ఎగుమతి చేసుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్ర సరిహద్దులు కూడా చెరిపేసారని సిబిఐ కేసులు నమోదు చేసింది. 2009లో సిబిఐ ఈ వ్యవహారంలో ఎంట్రీ ఇచ్చింది. అప్పటి సీబీఐ జెడి లక్ష్మీనారాయణ అరెస్టు చేసి తీసుకెళ్లారు. మూడేళ్లకు పైగా జైల్లో ఉన్న తర్వాత ఆయన బెయిల్ పై విడుదలయ్యారు. తాజాగా ఆయనతోపాటు మరో ఐదుగురికి శిక్ష విధిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది.



# స్పోర్ట్స్ న్యూస్

# అర్ధంతరంగా నిలిచె



ధర్మశాల: ఐపీఎల్ చరిత్రలోనే ఎన్నడూ చూడని అరుదైన ఘటన ఇది. భారత్-పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో, పంజాబ్ కింగ్స్-ఢిల్లీ క్యాపిటల్స్ జట్ల మ్యాచ్ భద్రతా కారణాల రీత్యా మధ్యలోనే ఆగింది. గురువారం రాత్రి జమ్మూ, పఠాన్‌కోట్‌లపై పాక్ దాడులకు తెగబడింది. దీంతో ముందు జాగ్రత్తగా ధర్మశాలలో బ్లాక్‌అవుట్ ప్రకటించగా, ఇక్కడే జరుగుతున్న మ్యాచ్‌ను కూడా అర్ధంతరంగా రద్దు చేశారు. వాస్తవానికి పంజాబ్ ఇన్నింగ్స్ 10.1 ఓవర్లపాటు సజావుగానే సాగింది. ఆ తర్వాత ఒక్కసారిగా స్టేడియంలోని ఓ ఫ్లడ్‌లైట్ ఆఫ్ అయ్యింది. మొదట ఏదైనా సమస్య వచ్చిందేమోనని అంతా భావించారు. కానీ కాసేపటికే మరో రెండు ఫ్లడ్‌లైట్లను ఆపేయడంతో స్టేడియంలో చీకటి నెలకొంది. అప్పటికే ఆటగాళ్లతో పాటు అంపైర్లు కూడా మైదానం వీడారు. అలాగే స్టేడియంలోని ప్రేక్షకులను కూడా బయటికి వెళ్లాల్సిందిగా అధికారులు కోరారు. ఈ క్రమంలో ఎలాంటి తొక్కిసలాట జరగకుండా స్థానిక పోలీసులు, ఆర్మీ సిబ్బంది పర్యవేక్షించారు. మరోవైపు పటిష్ట భద్రత మధ్య ఇరు జట్ల ఆటగాళ్లను స్టేడియం నుంచి హోటళ్లకు తరలించారు.ఈ మ్యాచ్ ఆగే సమయానికి పంజాబ్ 10.1 ఓవర్లలో 122/1 స్కోరుతో ఉంది. ప్రియాన్ష్ ఆర్య (34 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్సర్లతో 70), ప్రభ్‌సిమ్రన్ (28 బంతుల్లో 7 ఫోర్లతో 50 నాటౌట్) అర్ధసెంచరీలు సాధించారు.ఓపెనర్ల జోరు: వర్షం కారణంగా ఈ మ్యాచ్ గంట ఆలస్యంగా ఆరంభమైంది. అయితే టాస్ గెలిచిన పంజాబ్ బ్యాటింగ్‌కే మొగ్గు చూపింది. కెప్టెన్ శ్రేయాస్ నిర్ణయాన్ని ఓపెనర్లు ప్రభ్‌సిమ్రన్, ప్రియాన్ష్ ఆర్య వమ్ము చేయలేదు. డీసీ బౌలర్లను చెడుగుడు ఆడేస్తూ పరుగుల వరద పారించారు. ఆర్య ఇన్నింగ్స్ తొలి రెండు బంతులను ఫోర్లుగా మలచగా.. అటు ప్రభ్ మూడో ఓవర్‌లో మూడు ఫోర్లు రాబట్టాడు. ఇక చమీర ఓవర్‌లో ఆర్య మరింతగా చెలరేగడంతో 6,4,4తో 18 రన్స్ సమకూరాయి. అయితే ఆరో ఓవర్‌లో పేసర్ నటరాజన్ కేవలం నాలుగు పరుగులే ఇచ్చినా అప్పటికే పవర్‌ప్లేలో 69 స్కోరుతో పటిష్టంగా నిలిచింది. ఆ తర్వాత ఆర్య ఓ సిక్సర్‌తో 25 బంతుల్లోనే తన అర్ధసెంచరీని పూర్తి చేశాడు. కుల్దీ?పను కూడా వదలకుండా తను పదో ఓవర్‌లో రెండు సిక్సర్లు బాదగా.. ప్రభ్ ఓ ఫోర్‌తో వరుసగా నాలుగో ఫిఫ్టీని పూర్తి చేసుకున్నాడు. పదో ఓవర్‌లోనే స్కోరు 122కి చేరిన వేళ.. పేసర్ నటరాజన్ ఈ ప్రమాదకర జోడీని విడదీశాడు. 11వ ఓవర్‌తో తొలి బంతికే ఆర్యను అవుట్ చేశాడు. ఆ వెంటనే శ్రేయాస్ క్రీజులోకి రావడం.. ఫ్లడ్‌లైట్లను ఆపివేయడం జరిగింది. కాసేపటికే అంపైర్లు, ఆటగాళ్లు మైదానం వీడారు.బీసీసీఐ మాత్రం స్టేడియం ఉన్న ప్రాంతంలో విద్యుత్ సమస్య కారణంగా ఓ ఫ్లడ్‌లైట్‌లో లోపం తలెత్తిందని, అందుకే మ్యాచ్‌ను రద్దు చేశామని ప్రకటించింది.పాకిస్థాన్‌తో జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో ఐపీఎల్ కొనసాగింపుపై సందిగ్ధత నెలకొంది. గురువారం ధర్మశాలలో మ్యాచ్ ఇన్నింగ్స్ మధ్యలోనే ఆగిపోవడం పరిస్థితి తీవ్రతను చాటిచెబుతోంది. అలాగే లీగ్‌లో విదేశీ ఆటగాళ్లు కూడా ఎక్కువగానే ఉన్నారు. వారి భద్రతను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ఇప్పటికే వారు తమ ఆందోళనను బీసీసీఐకి తెలియజేశారు. ఇదే విషయమై బోర్డు అత్యవసరంగా సమావేశమైంది. సరిహద్దులో యుద్ధ వాతావరణం నెలకొన్న వేళ.. మ్యాచ్‌ల కోసం ఆటగాళ్లంతా వివిధ ప్రాంతాలకు ప్రయాణించడం ఏమేరకు క్షేమకరమనేది బోర్డు ఆలోచిస్తోంది. కొన్ని నగరాల్లో విమానాశ్రయాలు మూసివేయడంతో సదరు జట్ల ఆటగాళ్లను మ్యాచ్‌ల వేదికలకు తరలించడం ఇప్పుడు పెద్ద సమస్యగా మారింది. ఈ పరిస్థితుల్లో ఐపీఎల్ మ్యాచ్‌లు నిర్వహించడం సబబేనా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మరి.. బీసీసీఐ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

# సైనికుల సేవలకు హృదయపూర్వక ధన్యవాదాలు..జై జవాన్‌కు జై కోహ్లీ



ప్రస్తుతం భారత్, పాకిస్తాన్ దేశాల మధ్య యుద్ధ పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో వరుసగా రెండో రోజు రెండు దేశాల మధ్య ఉద్రిక్తత నెలకొంది. భారత సరిహద్దు రాష్ట్రాలైన జమ్మూ కశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్?లపై పాకిస్తాన్ దాడులు చేసింది. ఈ ఘటనలో అనేక మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. దీనికి ఘాటుగా స్పందించిన భారత్ ఈ దాడులకు తగిన సమాధానం ఇచ్చింది. పాకిస్తాన్ కుట్రలను భగ్నం చేసింది. ఇది మాత్రమే కాదు, లాహోర్, కరాచీ, రావల్పిండిలలోని ఊఖి-9 వైమానిక రక్షణ వ్యవస్థను భారతసైన్యం ధ్వంసం చేసింది. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఐపీఎల్ ఆటలను బీసీసీఐ నిరవధికంగా వాయిదా వేసింది.ఈ క్రమంలో భారత సైన్యం సేవల గురించి భారత స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. భారత సైన్యం స్ఫూర్తి కారణంగా, దేశ పౌరులు సురక్షితంగా ఉన్నారని సైన్యం సేవలను ప్రశంసించారు. ఇలాంటి సమయంలో దేశాన్ని కాపాడుతున్న మన సైన్యానికి సెల్యూట్ చేయాలన్నారు. సైన్యం ధైర్యసాహసాలకు మనం ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని, సైన్యం త్యాగానికి వారి కుటుంబాలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు కోహ్లీ ఇన్‌స్టాగ్రామ్ ఓ స్టోరీలో పోస్ట్ చేశాడు.కోహ్లీ ఈ పోస్ట్ చేసిన గంటలోనే 34 లక్షల మంది లైక్ చేస్తూ ఈ పోస్టును షేర్ చేయడం విశేషం. దీంతోపాటు అనేక మంది జై హింద్ అంటూ పలు రకాల కామెంట్లు చేస్తూ సైన్యానికి మద్దతుగా అభిప్రాయాలను తెలియజేస్తున్నారు. మరోవైపు మనల్ని హీరోలలా రక్షించిన భారత సాయుధ దళాలకు మేము ఎప్పటికీ కృతజ్ఞులం. వారి త్యాగాలకు, వారికి, వారి కుటుంబాలకు హృదయపూర్వక కృతజ్ఞతలు" అని కోహ్లీ భార్య అనుష్క శర్మ కూడా ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ చేశారు.

# నెల రోజుల్లోనే యూటర్న్.. ముంబైకి ఆడనున్న యశస్వీ

ఐపీఎల్ 18వ సీజన్‌లో దంచికొడుతున్న యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్ యూటర్న్ తీసుకున్నాడు. వచ్చే సీజన్ నుంచి గోవా కు ఆడాలనుకున్న అతడు తన నిర్ణయాన్ని మార్చుకున్నాడు. దేశవాళీలో ఇంతకుముందులానే ముంబై జట్టుకే ఆడేందుకు సిద్ధమయ్యాడీ చిచ్చరపిడుగు. ఈ క్రమంలోనే నో అబ్జెక్షన్ సర్టిఫికెట్(ఔౖఅ) కోసం రాసిన లేఖను వెనక్కి తీసుకున్నాడీ యువకెరటం. అంతేకాదు వచ్చే రంజీ సీజన్‌లో తన పేరును పరిశీలించాలని ముంబై క్రికెట్ అసోసియేషన్(ఓఅం)కు అప్పీల్ చేసుకున్నాడు యశస్వీ.దాంతో, ఈ యంగ్‌స్టర్ రాకతో తమ జట్టు బ్యాటింగ్ బలం పెరుగుతుందనుకున్న గోవాకు నిరాశే మిగిలింది. వచ్చే దేశవాళీ సీజన్‌కు తనను ముంబై క్రికెటర్‌గానే పరిగణించాలని యశస్వీ ఎంసేఏకు లేఖ రాశాడని పీటీఐ పేర్కొన్నది. 'వచ్చే ఏడాది నుంచి గోవాకు దేశవాళీ క్రికెట్ ఆడాలనే ఆలోచనను విరమించుకున్నా. అందుకే.. ఎంసీఏ నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ కోరుతూ రాసిన లేఖను ఉపసంహరించుకుంటున్నా.సో.. త్వరలో మొదలయ్యే డొమెస్టిక్ సీజన్‌లో నన్ను ముంబై ఆటగాడిగానే గుర్తించాలని ఎంసీఏకు మనవి చేసుకుంటున్నాను. ఇప్పటివరకైతే నేను బీసీసీఐకి గానీ, గోవా క్రికెట్ సంఘానికి గానీ ఎన్ఓసీని సమర్పించలేదు' అని యశస్వీ వెల్లడించాడు.అండర్ -19 నుంచి ముంబైకి



టీమిండియా భవిష్యత్ తారగా ఎదుగుతున్న యశస్వీ అండర్ -19 నుంచి ముంబైకి ఆడుతున్నాడు. ఈ లెఫ్ట్ హ్యాండర్ 2019లో ఆ జట్టు తరఫునే ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అరంగేట్రం చేశాడు. ఇప్పటివరకూ ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ఈ యంగ్‌స్టర్ 53.93 సగటుతో 863 పరుగులు సాధించాడు. అందులో రెండు శతకాలు, రెండు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అత్యధిక వ్యక్తిగత స్కోర్.. అయితే.. గత సీజన్‌లో ముంబై సారథి అజింక్యా రహానే కిట్ బ్యాగ్‌ను యశస్వీ తన్నాడని.. అందుకే అతడిని పక్కన పెట్టేశారనే వార్తలు వినిపించాయి. ఈ నేపథ్యంలోనే యశస్వీ జట్టు మారాలని నిర్ణయించుకున్నాడు. ముంబైకి గుడ్ బై చెప్పేసి గోవా తరఫున బరిలోకి దిగాలని అనుకున్నాడు. కానీ, చివరకు తన ఆలోచనను విరమించుకొని.. మళ్లీ తన సొంత టీమ్‌కే ఆడేందుకు సన్నద్ధం అవతున్నాడీ కుర్రాడు.


# పాక్‌తో ఉద్రిక్తతలు.. దేశ ప్రజలకు రోహిత్ శర్మ రిక్వెస్ట్

ఇంటర్నెట్ డెస్క్: పాక్ మిసైల్ దాడులను పూర్తిస్థాయిలో తిప్పి కొడుతున్న భారత సాయుధ దళాలపై టీమిండియా క్రికెటర్ రోహిత్ శర్మ ప్రశంసలు కురిపించాడు. భారత త్రివిధ దళాలు తనకు ఎంతో గర్వకారణమని వ్యాఖ్యానించారు. ఈ సంక్షోభ సమయంలో దేశ రక్షణకు వారు కట్టుబడిన తీరు అద్భుతమని ప్రశంసించారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు కూడా కీలక సూచన చేశాడు. తప్పుడు వార్తలను నమ్మి వాస్తవాలుగా ప్రచారం చేయొద్దని అన్నారు. ఈ మేరకు హిట్ మ్యాన్ చేసిన ట్వీట్ ప్రస్తుతం తెగ వైరల్ అవుతోంది.భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు ప్రతిచర్యగా పాక్ జమ్ముకశ్మీర్‌లో పలు ప్రాంతాలను మిసైల్స్‌తో టార్గెట్ చేసేందుకు ప్రయత్నించిన విషయం తెలిసిందే. అయితే, భారత్ గగనతల రక్షణ వ్యవస్థలు పాక్ దాడులను పూర్తిస్థాయిలో తిప్పికొట్టాయి. ఆపరేషన్ సిందూర్ లక్ష్యం ఉగ్రవాదుల ఏరివేత అని భారత్ స్పష్టంగా పేర్కొన్నా కూడా పాక్ ఆర్మీ తన కుయుక్తులు కొనసాగిస్తోంది. అయితే, భారత్ మాత్రం దీటుగా



జవాబిస్తోంది. కరాచీ, పెషావర్, లాహోర్‌లోని గగనతల రక్షణ వ్యవస్థలను భారత్ విజయవంతంగా ధ్వంసం చేసింది. ఈ కష్ట సమయంలో భారత్ సాయుధ దళాలకు భారతీయ ప్రజలు మద్దతుగా నిలుస్తున్నారు. సోషల్ మీడియాలో సెలబ్రిటీల నుంచి సామాన్యుల వరకూ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.బుధవారం రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన విషయం తెలిసిందే. ఇటీవల కాలంలో ఫామ్ లేమితో రోహిత్ సతమతం కావడంతో అతడి భవిష్యత్తుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రాబోయే ఇంగ్లండ్ టూర్‌లో రోహిత్‌ను కెప్టెన్‌గా నియమించేందుకు బీసీసీఐ సంకోచిస్తోందన్న వార్తలు కూడా వెలువడ్డాయి. ఈ నేపథ్యంలోనే రోహిత్ రిటైర్మెంట్ ప్రకటించాడు. టెస్టు క్రికెట్‌లో దేశం తరపున ఆడటం తనకెంతో గర్వకారణమని అన్నాడు. ఇంతకాలం తనకు మద్దతుగా నిలిచిన వారందరికీ ధన్యవాదాలు తెలిపాడు. వన్డే ఫార్మాట్‌లో యథాతథంగా కొనసాగుతానని కూడా చెప్పాడు.

# ఐపీఎల్‌కు వారం రోజులు బ్రేక్.. త్వరలోనే కొత్త షెడ్యూల్ ప్రకటన..



2025 : భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతల ప్రభావం ఐపీఎల్ 18వ సీజన్‌పై పడింది. ఆటగాళ్ల భద్రత దృష్ట్యా గురువారం ధర్మశాలలో పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్ అర్ధాంతరంగా ఆపేసిన బీసీసీఐ.. మెగా టోర్నీని నిరవధికంగా వాయిదా వేసిన విషయం తెలిసిందే. అయితే.. శుక్రవారం మధ్యాహ్నం మరో ప్రకటనలో వారం రోజుల పాటు ఐపీఎల్ మ్యాచ్‌లకు బ్రేక్ ఇస్తున్నట్టు బీసీసీఐ వివరించింది. అనంతరం పరిస్థితులను బట్టి.. ప్రభుత్వ ఆదేశాలను బట్టి లీగ్ కొనసాగింపుపై నిర్ణయం తీసుకుంటామని ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ వెల్లడించాడు.ధర్మశాలలో పంజాబ్, ఢిల్లీ మ్యాచ్‌ను రద్దు చేసిన బీసీసీఐ ఆటగాళ్ల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఐపీఎల్‌ను వారం పాటు వాయిదా వేసింది. అప్పటికీ సాధారణ పరిస్థితులు నెలకొనకుంటే ఫ్రాంఛైజీ యజమానులతో మాట్లాడి టోర్నీ నిర్వహణపై ఓ నిర్ణయానికి రానుంది బీసీసీఐ. ప్రస్తుతానికైతే ఐపీఎల్ 18వ సీజన్‌ను వారం రోజులకు వాయిదా వేశాం. బీసీసీఐ, ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్, ఐపీఎల్ జట్ల యజమానులతో మాట్లాడాకే ఈ నిర్ణయం తీసుకున్నాం.ఆ తర్వాత మిగతా 16 మ్యాచ్‌ల షెడ్యూల్‌పై త్వరలోనే ప్రకటన వెలువరిస్తాం. ఫ్రాంచైజీ యజమానులు, బ్రాడ్‌కాస్టింగ్, స్పాన్సర్‌షిప్ సంస్థలతో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటాం. మాకు భారత సైన్యంపై పూర్తి విశ్వాసం ఉంది. అయితే.. అందరి భద్రతను దృష్టిలో పెట్టుకొని ఐపీఎల్ మ్యాచ్‌లను వారానికి వాయిదా వేశాం అని బీసీసీఐ అధికారి ఒకరు వివరించారు.ఎలాంటి ఆదేశాలు రాలేదుఐపీఎల్ వాయిదా గురించి ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదని ఛైర్మన్ అరుణ్ ధుమాల్ చెప్పాడు. 'ఆపరేషన్ సిందూర్ తర్వాత దేశ సరిహద్దుల్లో నెలకొన్న పరిస్థితులను గమనిస్తున్నాం. పరిస్థితులు కాస్త ఉద్రిక్తంగానే ఉన్నాయి. కానీ ఇప్పటివరకూ మాకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదు. అయితే.. ఆటగాళ్లు, సహాయక సిబ్బందిని తరలించడం కష్టమైన పని. అందుకే.. ఐపీఎల్ ఫ్రాంచైజీలు, మీడియా, బ్రాడ్‌కాస్టింగ్ సంస్థలను దృష్టిలో పెట్టుకొని నిర్ణయం తీసుకుంటాం' అని అరుణ్ వెల్లడించాడు.


# ఐపీఎల్ మ్యాచ్ రద్దు.. చీర్‌లీడర్ వీడియో వైరల్..

ఇండో-పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. యుద్ధ వాతావరణం ఏర్పడటంతో ఐపీఎల్-2025లో మొదటిసారి ఓ మ్యాచ్‌ను రద్దు చేశారు. ధర్మశాల వేదికగా పంజాబ్ కింగ్స్-ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య మ్యాచ్ మధ్యలోనే రద్దయింది. సేఫ్టీ రీజన్స్‌తోనే మ్యాచ్‌ను ఆపేశామని హిమాచల్ క్రికెట్ బోర్డు స్పష్టం చేసింది. ఆడియెన్స్ అంతా స్టేడియం నుంచి వెళ్లిపోవాలని ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధుమాల్ రిక్వెస్ట్ చేశాడు. దీంతో ప్లేయర్లు, సపోర్ట్ స్టాఫ్, ప్రేక్షకులు అంతా గ్రౌండ్‌ను ఖాళీ చేశారు. ఈ తరుణంలో ఓ చీర్‌లీడర్



స్టేడియంలో తీసిన సెల్ఫీ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ప్లేయర్ల పరిస్థితేంటి.. ప్లేయర్లు ఫోర్లు, సిక్సులు కొడుతుంటే డ్యాన్సులు చేస్తూ ప్రేక్షకులకు కిక్ ఇచ్చే చీర్‌లీడర్స్ పంజాబ్-ఢిల్లీ మ్యాచ్ రద్దవడంతో షాక్ అయ్యారు. స్టేడియం అంతా ఖాళీగా మారింది, మ్యాచ్ మధ్యలోనే అందర్నీ పంపించేశారు, ఇక్కడంతా భయంగా ఉందంటూ వారిలోని ఓ చీర్‌లీడర్ ఒక వీడియోలో చెప్పుకొచ్చింది.

# కొకైన్ సరఫరా కేసులో.. ఆస్ట్రేలియా క్రికెటర్‌కు శిక్ష



న్యూఢిల్లీ: ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ స్టువార్ట్ మెక్ గిల్.. జైలు శిక్షలో భాగంగా సమాజ సేవలో పాల్గొననున్నాడు. కొకైన్ సరఫరా చేసిన కేసులో అతన్ని దోషిగా తేల్చారు. కొకైన్ వాడినట్లు అతను అంగీకరించాడు. డ్రగ్ డీలర్లకు తన భాగస్వామి సోదరుడిని పరిచయం చేసినట్లు అతనిపై ఆరోపణలు ఉన్నాయి. జైలుశిక్షలో భాగంగా అతను 495 గంటల పాటు సమాజసేవలో పాల్గొనేందుకు అంగీకరించాడు. కొకైన్ డీల్ నేపథ్యంలో మెక్‌గిల్‌ను కొందరు కిడ్నాప్ చేశారు. ఆ కేసులో కొందర్ని అరెస్టు చేశారు. మార్చి నెలలో జ్యూరీ ఈ కేసులో తీర్పునిస్తూ మెక్‌గిల్‌కు క్లియరెన్స్ ఇచ్చింది.



# సినిమా




## ఆర్యన్ ఖాన్ సిరీస్ లో ఆ స్టార్ హీరో పిల్లల క్యామియో!




బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ కొడుకు ఆర్యన్ ఖాన్ డైరెక్టర్ గా పరిచయం అవుతున్న విషయం తెలిసిందే. మామూలుగా హీరోల కొడుకులు ఎక్కువగా హీరోలే అవుతారు. కానీ షారుఖ్ ఖాన్ కొడుకు మాత్రం యాక్టింగ్ వైపు కాకుండా డైరెక్షన్ వైపు అడుగులేసి ఆ దిశగా సక్సెస్ అవాలని చూస్తున్నాడు. అయితే ఆర్యన్ ఖాన్ తన డెబ్యూని సినిమాతో చేయడం లేదు. ఆర్యన్ ఖాన్ ముందుగా ఓ వెబ్ సిరీస్ ను డైరెక్ట్ చేయనున్నాడు. ఈ వెబ్ సిరీస్ ఈ సంవత్సరమే నెట్‌ఫ్లిక్స్ లో రిలీజ్ కానుంది. మొదటి వెబ్ సిరీస్ కదా అని దీన్నేమీ ఆర్యన్ నార్మల్ గా తెరకెక్కించడం లేదు. చాలా భారీ క్యాస్టింగ్ తో ఈ వెబ్ సిరీస్ ను రూపొందిస్తున్నాడు ఆర్యన్. ఇందులో బాలీవుడ్ స్టార్ క్యాస్ట్ సల్మాన్ ఖాన్, అలియా భట్, రణ్‌బీర్ కపూర్, రణ్‌వీర్ సింగ్ లాంటి వారు గెస్ట్ రోల్స్ చేయనుండటంతో ఈ సిరీస్ పై భారీ బజ్ నెలకొంది. సైఫ్ అలీ ఖాన్ సంతానం సారా అలీ ఖాన్, ఇబ్రహీం అలీ ఖాన్ కూడా ఈ సిరీస్ లో నటించారని రీసెంట్ గా సైఫ్ వెల్లడించాడు. వేవ్స్ 2025 సమ్మిట్ లో భాగంగా నెట్‌ఫ్లిక్స్ సీఈఓ టెడ్ సరండోస్ తో మాట్లాడుతూ, సైఫ్ ఈ విషయాన్ని చెప్పాడు. అంతేకాదు, తాను ఆల్రెడీ ఈ సిరీస్ ప్రివ్యూ చూశానని, సిరీస్ ఎంతో అద్భుతంగా వచ్చిందని వెల్లడించాడు. ఈ సిరీస్ లో సారా, ఇబ్రహీం ఇద్దరూ కొన్ని నిమిషాల పాటూ కనిపించనున్నారని చెప్పారు. బాడ్స్ గా రూపొందుతున్న ఈ వెబ్ సిరీస్ ఒక సాధారణ వ్యక్తి అతని ఫ్రెండ్స్ గ్రూప్ తో కలిసి బాలీవుడ్ లో తమకంటూ తగిన గుర్తింపు, పేరు సంపాదించుకోవడానికి ప్రయత్నిస్తున్న జర్నీగా రూపొందింది. ఈ సిరీస్ తో షారుఖ్ కొడుకు ఆర్యన్ ఖాన్ ఎలాంటి సెన్సేషన్ ను క్రియేట్ చేస్తాడో చూడాలి.

## ఐకాన్ స్టార్ లిస్ట్ లో శ్రీనిధి చేరిందా!


ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ 22వ చిత్రం అట్లీ దర్శకత్వంలో లాక్ అయిన సంగతి తెలిసిందే. భారీ కాన్వాస్ పై చిత్రాన్ని ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే సినిమాలో ముగ్గురు హీరోయిన్లు ఉన్నారని ప్రచారం పీక్స్ లో జరుగుతుంది. దీనిలో భాగంగా చాలా మంది బ్యూటీల పేర్లు తెరపైకి వచ్చాయి. దీపికా పదుకొనే, శ్రద్ధా కపూర్, జాన్వీ కపూర్, మృణాల్ ఠాకూర్, అనన్య పాండే, సమంత పేర్లు తెరపైకి వచ్చాయి. వీళ్లలో ముగ్గురు భామలు ఎవరు అవుతారు? అన్నది ఆసక్తికరంగా మారిందిఅయితే సమంతకు ఆ ఛాన్స్ రాలేదని ఇటీవలే క్లారిటీ ఇచ్చింది. దీంతో బన్నీ సరసన రేసులో సమంత ఎగ్జిట్ అయినట్లు అయింది. ఈ నేపథ్యంలో తాజాగా కన్నడ బ్యూటీ శ్రీనిధి శెట్టి పేరు తెరపైకి వస్తుంది. ఇందులో బన్నీకి మెయిన్ లీడ్ గా ఈ భామనే తీసుకుంటున్నారనే కొత్త ప్రచారం మొదలైంది. అట్లీ రాసిన పాత్రకు శ్రీనిధి పర్ఫెక్ట్ గా సెట్ అవుతుందని అందుకే తొలి అవకాశం ఆమెకే ఇస్తున్నట్లు కోలీవుడ్ మీడియాలో వార్తలొస్తున్నాయి. ఇందులో వాస్తవం ఎంతో తెలియాలి. 'కేజీఎఫ్' తో శ్రీనిధి శెట్టి పాన్ ఇండియాలో వెలుగులోకి వచ్చిన సంగతి తెలసిందే. కానీ అటుపై పెద్దగా అవకాశాలు రాలేదు. ఇటీవల రిలీజ్ అయిన 'హిట్ 3'లో నటించింది. ఈ సినిమా మంచి విజయం సాధించింది. 'కేజీఎఫ్' కంటే హిట్ 3లో కాస్త మంచి రోల్ పడింది. నటనకు ఆస్కారం కనిపించింది.



అందమైన నటిగాను అమ్మడు హైలైట్ అయింది. ప్రచార కార్యక్రమాల్లోనూ పద్దతైన చీర కట్టుకుని కనిపించింది. హీరోయిన్ అయినా తనకంటు కొన్ని పరిమితులున్నాయని మోడ్రన్ దుస్తులకు..అందాల ప్రదర్శనకు దూరంగా ఉ ంది. ఆ రకంగా శ్రీనిధి డీసెంట్ గాళ్ గా హైలైట్ అవుతుంది. మరి ఐకాన్ స్టార్ చిత్రంలో ఛాన్స్ వస్తే గనుక తిరుగుండదు.



## ఇండియన్ ఆర్మీకి అండగా రౌడీ 'నేను సైతం'!



దాయాది పాకిస్థాన్ వక్రబుద్దిని ప్రదర్శిస్తూ గత కొన్ని దశాబ్దాలుగా తీవ్రవాదాన్ని, తీవ్రవాదుల్ని పెంచి పోషిస్తూ మనపై దాడులకు తెగబడుతున్న విషయం తెలిసిందే. ఇంత కాలం సహనం, శాంతి అంటూ ఓపికగా ఎదురు చూసిన భారత్ పహల్గావ్ ఘటనతో పాక్‌కు గట్టి గుణపాఠం చెప్పాలని ఆపరేషన్ సింధూర్ పేరుతో ఆపరేషన్ మొదలు పెట్టి షాక్ ఇచ్చింది. ఆక్రమిత పాకిస్థాన్‌లోని తొమ్మిది ఉగ్ర స్థావరాలపై ఈ నెల 7న అర్ధ రాత్రి మెరుపు దాడులు చేసింది.పీఓకేలెఓ ఉన్న ఉగ్ర స్థావరాలని నేలమట్టం చేసి పాక్ ఉగ్రవాదాన్ని ఎలా పెంచి పోషిస్తుందో యావత్ ప్రపంచానికి చాటి చెప్పింది. ఈ హఠాత్పరిణామానికి షాక్ కు గురైన పాక్ మన స్థావరాలపై దొంగదెబ్బతీసే ప్రయత్నం చేసింది. దీనికి ధీటుగా స్పందించిన ఇండియన్ ఆర్మీ దాయిది దేశంపై మెరుపు దాడులు చేయడం మొదలు పెట్టింది. ఇండియన్ ఆర్మీ ధైర్యసాహసాలు, పాక్ కుటిలత్వాన్ని దెబ్బతీస్తున్న తీరుకు ఫిదా అవుతున్న సెలబ్రిటీలు సోషల్ మీడియా వేదికగా సైన్యానికి మద్దతు తెలుపుతూ పోస్ట్‌లు పెడుతున్నారు. భారత్ మాతాకీ జై అంటూ ఇండియన్ ఆర్మీకి అండగా నిలుస్తున్నారు. వేమున్నాం ధైర్యంగా ముందుకు సాగండి అంటూ ప్రోత్సహిస్తున్నారు. ఇదిలా ఉంటే రౌడీ హీరో విజయ్ దేవరకొండ సోషల్ మీడియా వేదికగా పెట్టిన పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. 'నాట్ జస్ట్ మేడ్ ఇన్ ఇండియా, మేడ్ ఫర్ ఇండియా' రాబోయే వారాలకు 'రౌడీ బ్రాండ్ అమ్మకాల్లో కొంత భాగాన్ని భారత సాయుధ దళాలకు విరాళంగా అందిస్తాం. జై హింద్ మీ విజయ్' అంటూ విజయ్ దేవరకొండ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దాయాది దేశంతో యుద్ధం జరుగుతున్న వేళ నేను సైతం అంటూ రౌడీ హీరో ఇలా ముందుకు రావడంతో అభిమానులు, సినీ లవర్స్ విజయ్ దేవరకొండపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ప్రస్తుతం విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్'లో నటిస్తున్న విషయం తెలిసిందే. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటించినప ఈ మూవీకి గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించారు. విజయ్ పవర్‌ఫుల్ క్యారెక్టర్‌లో నటిస్తున్న ఈ మూవీ ఈ నెల 30న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతోంది.

## పదేళ్ల నుంచి అడుగుతున్నా పెళ్లికి నో!




: అల్లు శిరీష్ ప్రొఫెషనల్ కెరీర్ ఎలా ఉందన్నది చెప్పాల్సిన పనిలేదు. అన్నయ్య బన్నీలా తమ్ముడు మాత్రం పెద్ద స్టార్ కాలేకపోయాడు. ఇంకా నటుడిగా ప్రయత్నాలు చేస్తున్నాడు కానీ సరైన సక్సెస్ పడటం లేదు. గతేడాది 'బడ్డీ' అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు గానీ పెద్దగా ఆడలేదు. అంతకు మందు రెండేళ్ల క్రితం 'ఊర్వశివో రాక్షసివో' అంటూ వచ్చాడు. ఆ సినిమా యావరేజ్ గా ఆడింది. ఇలా ఉంది శిరీష్ కెరీర్. మరి ఈ ఏడాది కొత్త సినిమా కబురు ఏదైనా చెబుతాడా? అన్నది చూడాలి. ఆ సంగతి పక్కన బెడితే శిరీష్ ఇంకా సింగిల్. పెళ్లి చేసుకోని సంగతి తెలిసిందే. ఇంకా తల్లిదండ్రుల దగ్గరే ఉంటున్నాడు. ప్రస్తుతం శిరీష్ వయసు 37 ఏళ్లు. తాజాగా ఓ సినిమా ఈవెంట్లో శిరీష్ పెళ్లి టాపిక్ వచ్చింది. అందులో అల్లు అరవింద్ పదేళ్ల నుంచి పెళ్లి చేసుకోమన్నా చేసుకోవడం లేదన్నారు. దీనికి బధులుగా శిరీష్ తాను చెప్పాలనుకున్నది చెప్పాడు. .సింగిల్ గా ఉండటం ఉత్తమం అన్నట్లు గా మాట్లాడాడు. ఇదే సమయంలో తన స్నేహితుల అనుభవాలు తనకు చెప్పినట్లు....వాళ్లలా తాను కూడా పెళ్లానికి బానిస కాకూడదు అన్నట్లు చెప్పుకొచ్చారు. పెళ్లి చేసుకుని తమలా బాధపడొద్దని స్నేహితులు సలహా ఇచ్చినట్లు చెప్పుకొచ్చాడు. మధ్యలో యాంకర్ సుమ కూడా దూరింది. కానీ టాపిక్ ఆమె వైపుగా డైవర్ట్ అవుతున్న సమయంలో నాకెందుకులే అని పక్కకు వెళ్లిపోయింది. మరి 37 వరకూ పెళ్లి చేసుకోని శిరీష్ అసలు కారణం ఏంటో చెప్పాలి. జీవితాంతం సింగిల్ గా ఉండిపోతాడా? మరో ఏడాది అగి చేసుకుంటాడా? అన్నది చూడాలి.




## గోవా బ్యూటీ పిల్లలని అలా పెంచుతుందట!

'దేవదాసు' సినిమాతో టాలీవుడ్‌లో కాకరేపిన గోవా బ్యూటీ ఇలియానా. తనదైన మార్కు గ్లామర్‌తో ఒకే ఒక్క సినిమాతో టాలీవుడ్‌లో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచి క్రేజీ ఆఫర్లని అతి తక్కువ టైమ్‌లోనే సొంతం చేసుకుని టాప్ హీరోయిన్‌ల జాబితాలో చేరింది. పోకిరి, కిక్, రాఖీ, మున్నా, జల్సా, జులాయి వంటి సినిమాలతో కుర్రకారు గుండెల్లో గుబులు పుట్టించిన ఇలియానా ఆ తరువాత తెలుగులో క్రేజ్‌ని కోల్పోతూ వచ్చింది. వరుసగా సినిమాలు ఫ్లాప్ కావడం..అదే సమయంలో బాలీవుడ్ అవకాశాలు తలుపుతట్టడంతో టాలీవుడ్ని వీడి బాలీవుడ్‌కు చెక్కేసింది.! అక్కడి కూడా క్రేజ్ తగ్గడం, చెప్పుకోదగ్గ అవకాశాలు కూడా లేకపోవడంతో ఇల్లీబేబీ అక్కడ కూడా సినిమాలకు దూరంగా ఉండటం మొదలు పెట్టింది. కొంతమ కాలంగా ప్రేమిస్తున్న తన ప్రియుడు మైఖేల్ డోలన్‌ని పెళ్లి చేసుకున్న ఇలియానా ఓ బాబుకు జన్మనిచ్చింది. త్వరలో మరోసారి తల్లికాబోతున్న ఇలియానా తన పిల్లల గురించి తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. పిల్లల్ని ఎలా పెంచాలనుకుంటోందో, వారు ఎలా ఉండాలో ఎలా ఉండకూడదో వివరించింది. సోషల్ మీడియా వేదికగా పిల్లలని మంచిగా పెంచాలి తల్లిగా ఏం చేయాలి? నిజమైన ప్రేమ అంటే ఏమిటీ? అని అడిగారు. ఈ ప్రశ్నకు స్పందించిన ఇలియానా ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. 'పిల్లల్ని ప్రేమ సంపాదించుకోవాలి' అనే విధంగా మాత్రం పెంచను. ఎందుకంటే నేను అనుభవించిన అత్యంత చెత్త అనుభూతి అది. ప్రేమ స్వతహాగా ఉండాలి. అది సం?పాదించుకుంటే వచ్చేది కాదు. గౌరవం ఆనందంలా ప్రేమ కూడా సహజంగా వచ్చేది. నేను సంతోషంగా, ఆరోగ్యంగా ఎంతగా ప్రేమించబుతున్నారో తెలుసుకోవడానికి నేను నా వంతు కృషి చేస్తాను. సహజసిద్ధమైన తల్లి ప్రేమ, ఎమోషన్స్‌ని ఇష్టపడతాను' అంటూ వివరించిందీ ఇల్లీ బేబీ. గత ఏడాది హిందీలో నెండు సినిమాలు చేసిన ఇలియానా ఇంత వరకు మరో బాలీవుడ్ ప్రాజెక్ట్‌ని అంగీకరించలేదు.



## రూ.10 కోట్లతో హక్కులు.. సాంగ్ ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో!

ఇండియన్ మూవీస్ లోని దేశభక్తి గేయాల్లో ఇప్పటికే కొన్ని ఫుల్ పాపులర్ అయిన విషయం తెలిసిందే. అలాంటి వాటిలో 'సందేశే ఆతే హై' సాంగ్ ఒకటి. 1997లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన బోర్డర్ మూవీలోని ఆ పాట ఐకానిక్ హిట్ గా నిలిచింది. ఇప్పుడు ఆ సాంగ్ తో మరోసారి మ్యాజిక్ క్రియేట్ చేయనున్నారు బోర్డర్-2 సినిమా మేకర్స్. బోర్డర్ మూవీకి సీక్వెల్ గా రానున్న బోర్డర్-2ను గత ఏడాది మేకర్స్ ప్రకటించారు. ఇప్పుడు ఆ సినిమా కోసం 'సందేశే ఆతే హై' సాంగ్ ను ప్రముఖ సింగర్స్ సోను నిగమ్, అరిజిత్ సింగ్ రీ క్రియేట్ చేయనున్నారు. కొత్త వెర్షన్ తో సందడి చేయనున్నారు. ఒరిజినల్ ట్రాక్ ను అప్పుడు సోను నిగమ్, రూప్ కుమార్ రాథోడ్ ఆలపించారు. యుద్ధ సమయంలో సైనికుల భావోద్వేగాలతో కూడిన ఆ సాంగ్ అందరినీ ఆకట్టుకుంది. ఇప్పుడు ఆ పాట హక్కులు రూ.10 కోట్లకు బోర్డర్ 2 మేకర్స్ పొందినట్లు తెలుస్తోంది. టీ-సిరీస్ అధినేత, ప్రముఖ నిర్మాత భూషణ్ కుమార్ చేసుకున్న ఆ డీల్.. సాంగ్ రీమిక్స్ క్యాటగిరీలో కొత్త రికార్డు క్రియేట్ చేసినట్లు టాక్ వినిపిస్తోంది. అయితే సందేశే ఆతే హై 2.0 మరోసారి ఒరిజినల్ ట్రాక్ లాంటి మ్యాజిక్ క్రియేట్ చేస్తుందనే నమ్మకంతో నిర్మాత భూషణ్ కుమార్ రూ.10 కోట అత్యధిక ధరల్లో ఇది ఒకటిగా అంతా చెబుతున్నారు. అదే సమయంలో త్వరలో సందేశే ఆతే హై 2.0 రికార్డింగ్ జరగనుందని సమాచారం.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**